కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 02, జనవరి 2026 16 పేజీలు






# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**భీమేశ్వర ఆయలంలో ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ పూజలు**

వేములవాడ, ప్రభాతవార్త:
వేములవాడలో భక్తుల రద్దీకి




# వేములవాడ తరహాలో కొండగట్టు, ధర్మపురి ఆలయాల అభివృద్ధి

## భీమన్నను దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ తరహాలోనే కొండగట్టు, ధర్మపురి, బాసర, భద్రాద్రి ఆలయాల అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన సంవత్సరం రోజు వేములవాడ భీమన్నను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.**

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గోదావరి తీరాన ఉన్న ఆలయాన్నింటిని రాబోయే పుష్కరాలలోపు పూర్తి చేస్తామన్నారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ఆది శ్రీనన్న ఆధ్వర్యంలో ఆలయం అభివృద్ధి అనే గొప్ప కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆది శ్రీనన్నకు ఆ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. రాజన్న, కొండగట్టు, ధర్మపురి, దేవుళ్ల దయతోనే నేను ఈ స్థానంలో ఉన్నానని చెప్పారు. ధర్మపురి క్షేత్రానికి ముఖ్యమంత్రిని నిధులు అడిగితే రాజన్న ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత అభివృద్ధి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి భూమి పూజ చేసుకొని ఎంతో గొప్పగా అభివృద్ధి పనులు ప్రారంభం కావడం చెప్పలేనంత సంతోషంగాఉందన్నారు. అందరి మంత్రుల దయవల్ల ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ అధికారులున్నారు.


2 లో..

### కొండగట్టులో జన సేనానికి

# భారీ భద్రత వలయం

**వేయి మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు**

**రేపే కొండగట్టుకు పవన్ కళ్యాణ్ రాక**

మల్యాల, ప్రభాతవార్త
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో రూ 35,19 కోట్ల టిటిడి నిధులతో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనల కు ఈనెల 3న శనివారం కొండగట్టులో అడుగు పెడుతున్నందున , ఆయన రాక సందర్భంగా ఇక్కడ భారీ ఏర్పాట్లలో భాగంగా ,వేయి మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు, పవన్ కళ్యాణ్ శనివారం ఉదయంహెలికాప్టర్ లో జేఎన్టీయూ వద్దకు చేరుకొని అక్కడ నుండి నేరుగా కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారి దర్శనం, అనంతరం 96 వసతిగద్ర తోపాటు మాల విరమణ కేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ చేసి అనంతరం నాచుపల్లి వద్ద బృందావన్ లో ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారని షెడ్యూల్ విడుదలైంది, అయితే పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా,


2 లో..

### టిటిడి ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలించిన

# కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
మంథనిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథనిలో టీటీడి దేవాలయం నిర్మాణం కోసం మంథని శివారులో అనువైన స్థలాలను పరిశీలించారు. అనంతరం లక్కేపూర్ శివాని గూడెం గుట్ట ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంచి దేవాలయం, కళ్యాణ మండపం నిర్మించేందుకు ప్రతిపాదన సమర్పణ కోసం

# కొండగట్టులో జన సేనానికి భారీ భద్రత వలయం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇప్పటికే జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలన చేసి తగు సూచనలు జారీ చేశారు, కాగా పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా వేల సంఖ్యలో అభిమానులు, జనసేన క్యాడర్, అధికారులు, పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, శనివారం కూడా తోడు కావడంతో అంజన్న ఆలయానికి భక్తులు పొట్టెత్తే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, పోలీసు అధికారులు గట్టి భద్రతా చర్యల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు, దీంతో జేఎన్టీయూ వద్ద హెలికాప్టర్ దిగు ప్రదేశం, అక్కడనుండి చెప్యాల్, పూడూరు, జేఎన్టీయూ మార్గం, కొండగట్టు దిగువ స్టేజి, ఘాట్ రోడ్, కొండపైన అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రదేశం, ఆలయంలో పరిసరాలు, కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గం లో సుమారు 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆయా ప్రదేశాలలో భద్రత వలయాలను ఏర్పాటు చేస్తున్నారు, దీంతో కొండగట్టు చుట్టుపక్కల దారులు పర్యటన ప్రాంతాలు మొత్తం పోలీస్ ఆధీనంలోకి తీసుకుంటున్నారు, ఈ మేరకు ఆయా ప్రాంతాలలో పోలీసులు ట్రాఫిక్ స్టాపర్లను ఏర్పాటు చేస్తున్నారు,పవన్ కళ్యాణ్ పర్యటన కార్యక్రమం మధ్యాహ్నం మధ్యాహ్నం 2 గంటల వరకు సాగే అవకాశం ఉన్నందున, శనివారం రోజు వివిధ ప్రాంతాల నుండి ఆంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పవని , పర్యటన సందర్భంగా సాధారణ భక్తులకు ఇక్కట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు, వేయి మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు

**రేపే కొండగట్టుకు పవన్ కళ్యాణ్ రాక**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో రూ 35,19 కోట్ల టిటిడి నిధులతో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనల కు ఈనెల 3న శనివారం కొండగట్టులో అడుగు పెడుతున్నందున , ఆయన రాక సందర్భంగా ఇక్కడ భారీ ఏర్పాట్లలో భాగంగా ,వేయి మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు, పవన్ కళ్యాణ్ శనివారం ఉదయంహెలికాప్టర్ లో జేఎన్టీయూ వద్దకు చేరుకొని అక్కడ నుండి నేరుగా కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారి దర్శనం, అనంతరం 96 వసతిగద్ర తోపాటు మాల విరమణ కేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ చేసి అనంతరం నాచుపల్లి వద్ద బృందావన్ లో ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారని షెడ్యూల్ విడుదలైంది.

# టిటిడి ఆలయ నిర్మాణానికి స్థల పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

అనువైన స్థలాలను పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డిఓ సురేష్, తహశీల్దార్ ఆరిఫో ద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలు

**-కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి శబరీష్**

**మహబూబాబాద్ క్రైమ్,ప్రభాతవార్త:**



జనవరి 1, 2026నుండి జనవరి 31,2026వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సంబందిత పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి శబరీష్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పాఠశాల కూడళ్లలో బ్యానర్లు, పొస్టర్‌లను అంటించడం, సీట్ బెల్టు గురించి అవగాహన కల్పించడం, హెల్మెట్ ధరించడం సంబందిత పాఠశాల, కళాశాల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, స్కూల్ బస్సుల భద్రతను పరీక్షించడం, వేగ నియంత్రణపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక లోడు, అధిక ప్రయాణికులతో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయడం, రోడ్డు భద్రతపై వ్యాస రచన పోటీలు, ముగ్గుల పోటీలు, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో వర్క్‌షాప్స్, నాటకాల ద్వారా అవగాహన కల్పించడం, సైకిల్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా రవాణా భద్రత, వాటికి సంబందించిన ఆప్స్ గురించి, భారీ వహనాల తనిఖిలు, అత్యవసర ప్రమాదాలకు వైద్య శాఖ ప్రతిస్పందించడం, రెడ్‌క్రాస్ వారిని భాగస్వాములను చేయడం, మీడియా ద్వారా ఈ నెల 25నుండి 31వరకు అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భద్రతా మాసోత్సవ చివరి రోజు ఈ నెల 31న అధికారులను, వాలంటీర్లను, పాఠశాలలకు, డ్రైవర్లకు అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆర్టివో జైపాల్‌రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు సాయిచరణ్, డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పూల బోకేలు వద్దు.. పుస్తకాలే ముద్దు...**

**-ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా బొకేలు, పుష్పగుచ్చాలకన్నా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, పరీక్ష ప్యాడ్లు అందించాలన్న తన పిలుపుకు స్పందించిన వారందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ ఆలోచన సామాజిక బాధ్యతను ప్రతిబింబించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడుతుందని తెలిపారు. సంకల్పం, సేవాభావం, సమన్వయం ఇవే మన జిల్లా పురోగతికి మూలస్తంభాలని పేర్కొంటూ, నూతన సంవత్సరం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలవాలని ఆకాంక్షి ంచారు.

# రోడ్‌భద్రత నియామాలు తప్పక పాటించాలి

**- భద్రత మాసోత్సవాల్లో అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 1 ప్రభాతవార్త :**



ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్‌ని గురువారం తన ఛాంబర్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీవరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు.ప్రతీరోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు.ఎంఈఓలు, సీహెచ్ఎంఎస్, సీఆర్‌పీఎస్ వారి పాఠశాల సందర్శనలో ఈ ప్రత్యేక కార్యక్రమాలను పరిశీలించాలన్నారు.పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమాల డిజిటల్ డాక్యుమెంటేషన్‌ను రూపొందించి వాట్సప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారించెందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీఎన్‌జీఓ క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**భూపాలపల్లి, జనవరి01, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో క్యాలండర్‌ను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను విడుదల చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అద్యక్షులు సురేందర్‌రెడ్డి, కోశాధికారి అన్వర్‌బేగ్, వైస్ ప్రసిడెంట్ మురళీధర్‌రెడ్డి, రాజుకుమార్, కేంద్ర సంఘం సహా అద్యక్షులు షఫీ సర్కార్, జ్ఞానేశ్వర్‌సింగ్, పట్టణ అద్యక్షులు అరుణ్‌కుమార్, సాంబశివరాఉ, ప్రవీణ్‌కుమార్, కిరణ్‌కుమార్, జామాలుద్దీన్, దేవేందర్, వంశీ, శ్రీధర్‌రెడ్డి, సతీష్, జయప్రద, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ తాగేశారు...!

**నూతన సంవత్సర వేడుకల్లో భూపాలపల్లి, ములుగు జిల్లాలో రికార్డ్ స్థాయిలో లిక్కర్ సెల్స్**

**డిసెంబర్ 31న ఒక్కరోజే. రూ.7కోట్ల లిక్కర్ సెల్స్**

**డిసెంబర్ నెలలో రూ.80 కోట్ల మందు తాగేసిన మందుబాబులు**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, జనవరి 1ః**

నూతన సంవత్సర వేడుకలు ఎప్పటిలాగే ప్రభుత్వంకు కాసుల పంట పండించాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో డిసెంబర్ 31వ తేదిన ఒక్కరోజే రూ.7 కోట్ల విలువైన మద్యంను మందుబాబులు తాగేశారు. డిసెంబర్ నెల మొత్తంలో రెండు జిల్లాల్లోని 59 వైన్స్‌షాపుల్లో రూ. 80కోట్ల లిక్కర్ సెల్స్ జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. 2024 డిసెంబర్‌తో పోలిస్తే 2025 డిసెంబర్ నెలలో 40శాతం ఎక్కువగా మద్యం అమ్మకాలు జరిగాయి. 2024 డిసెంబర్‌లో రూ. 57కోట్ల విలువైన 58వేల లిక్కర్, 73వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగినట్లు సమాచారం. 2025 డిసెంబర్‌లో రూ. 80కోట్ల విలువైన 79 వేల లిక్కర్,70వేల బీర్ల కేసులా అమ్మకాలు జరిగాయి. లిక్కర్ సెల్స్ పెరగడంతో పాటు డ్రంకన్ డ్రైవ్ కేసులు కుడా అదే స్థాయిలో నమోదైనట్లు సమాచారం.

# రాజగోపాలుని రాజగుణం

**-గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూ విరాళం**
**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా భవన నిర్మాణానికి భూమి పూజ**
**-గ్రామమే నా కుటుంబం అభివృద్ధి నా లక్ష్యం**
**-తుంగూరు సర్పంచ్ రాజగోపాల్ రావు**

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామపంచాయతీ మొదటి నుంచి రాజకీయ సంచలనలకు చిరునామగా నిలుస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదలైనప్పటి నుండి జిల్లాలో తుంగూరు గ్రామమే హాట్ టాపిక్. క్లీన్ స్వీప్ తో చరిత్ర .. మేజర్ గ్రామపంచాయతీ తుంగూరు లో రాజగోపాల్ రావు చరిత్రలో కనివిని ఎరుగని విధంగా అన్ని వార్డులలో ఏకచత్రాధిపత్యం చెలాయించి విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థిగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గ్రామ అభివృద్ధికి మాటల్లో కాదు చేతల్లో చూపించిన అరుదైన నాయకత్వానికి నిదర్శనంగా తుంగుర్ గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు నిలిచారు. నూతన సంవత్సరం లో మొదటి రోజున తుంగూరు గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర బహుమతిగా తన భూమిని విరాళంగా ఇచ్చి వెంటనే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూపాయలు 20 లక్షల నిధులతో చేపట్టే పనులకు గురువారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్ రావు తన భూమిని అపిడవీట్ రూపంలో పంచాయత్ రాజ్ శాఖ డి ఈ మిలింద్, ఏ ఈ విశ్వేందర్ రావు కు అందజేశారు. ఇది గ్రామ ప్రజలకు తను ఇచ్చిన హామీని నిలబెట్టుకొని గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్న అని తన దృఢ నిశ్చయాన్ని తెలియజేసింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ ప్రజల యోగక్షేమాలు ఆలోచించే నాయకుడిగా గ్రామ చరిత్రలో నిలిచిపోనున్నాడని ప్రజలు తెలుపుతున్నారు. అధికారం రాగానే స్వప్రయోజనాలకు వినియోగించకుండా గ్రామ ప్రజల యోగక్షేమాలను ఆలోచించే ప్రజా నాయకుడు నేటి రాజకీయాల్లో అరుదైన నాయకునిగా





రాజగోపాల్ రావు నిలుస్తున్నారు. అధికారంలోనికి రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చే నాయకులను చూసాము కానీ అధికారం చేపట్టగానే తన సొంత విలువైన భూములను ప్రజల యోగక్షేమాల కోసం విరాళంగా అందజేసే నాయకులు ఇంతవరకు చూడలేదని అలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని జిల్లాలోని ఇతర సర్పంచ్లకు మార్గదర్శకంగా రాజగోపాల్ రావు నిలవబోతున్నాడని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలుపుతున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి భూమి విరాళంగా ఇవ్వడం చిన్న విషయం కాదని రాజగోపాల్ రావు సేవ భావనకు ఇది నిదర్శనం అని తెలిపారు. నాయకులు వస్తారు పోతారు కానీ గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేసే నాయకులు రాజగోపాల్ రావు లాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారని ఇలాంటి నాయకులు ఉన్న గ్రామాలు తప్పకుండా అభివృద్ధి చెందుతాయి అని ప్రశంసించారు. రాజకీయాలలో శత్రువులు ఎవరు ఉండాలని ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని గ్రామలభివృద్ధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రత్యర్థులతో కలిసి గ్రామ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. తుంగూరు గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా అండదండలు అందిస్తానని గ్రామ అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రారాజు మా రాజగోపాల్ రావు అంటూ తుంగూరు గ్రామ ప్రజలు అభినందనలతో ముంచేత్తరు. ఈ కార్యక్రమంలో డి ఈ మిలింద్, ఏఈ విశ్వవేందర్రావు, ఎంపీవో మధుసూదన్, కార్యదర్శి మల్లికార్జున్, మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రామచంద్ర రావు, సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగంలో సేవ చేస్తేనే గుర్తింపు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉద్యోగంలో సేవ చేస్తేనే మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారుపోలీస్ శాఖలో విశేషమైన సేవలందించి నందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిషాత్మకమైన ఉత్తమ సేవా, సేవ పథకాలు ఎంపికైన 15 మంది పోలీస్ అధికారులు విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఉత్తమ సేవా, సేవ పథకాలకు ఎంపికైన 15 మంది పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.ప్రతి పోలీస్ అధికారి చట్టపరిధిలో ప్రజలకు సేవలందించడంతో పాటు నీతినిజాయితో



విధులు నిర్వహించడం ద్వారా ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గుర్తింపు వుంటుందని. అదే విధంగా తోటి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారని, విధుల్లో రాణించడం ద్వారా పొందిన పతకాలు మన జీవితం మధురస్మృతులుగా నిలిచి పోతాయని తెలిపారు ఉత్తమ సేవ పథకం పొందిన పోలీసు అధికారుల వివరాలు వెలగటూర్ ఏఎస్ఐ1.మామిడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ హరిచంద్ర సురేష్ బాబు సేవ పథకం పొందిన అధికారులుగొల్లపల్లి ఏఎస్ఐ నర్సింగరావు,మల్లాపూర్ ఏఎస్ఐ ప్రకాష్,డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ ఆరిఫ్,జగిత్యాల ఏ ఆర్ ఎస్ ఐ డి ఏ ఆర్ విద్యాసాగర్,జగిత్యాల ఏ ఆర్ ఎస్సై డి ఏ ఆర్ వెంకటేశం, జగిత్యాల ఏ ఆర్ ఎస్ ఐ డి ఎ ఆర్ గోకుల్ ,ధర్మపురి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, బీర్పూర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అన్సుద్దిన్,జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్,గొల్లపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అశోక్,జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చందులాల్,డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,మేడిపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సలీముద్దీన్ ఉత్తమ సేవా పథకాలకు ఎంపికయ్యారు.

# 108లో డెలివరీ తల్లి బిడ్డ క్షేమం

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన మోనిక అనే గర్భిణీ కి పురిటి నొప్పులు రావడంతో వెంటనే 108కు సమాచారం అందించారు ఆమెను 108 లో వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది 108 సిబ్బంది ఈ ఎన్ టి సాయి కృష్ణ పైలెట్ సతీష్ ఆశా వర్కర్ లు డెలివరీ చేశారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు ఆమెను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు

## నేరాలు-దారుణాలు

# కారు ఢీకొని మహిళ మృతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

అతివేగంగా వచ్చిన ఓ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందగా ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 31 న కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన తాళ్లపల్లి లక్ష్మీ (61) ఆమె కుమారుడు తాళ్లపల్లి సిరోజ్ కలిసి వర్షికొండ గ్రామానికి వెళ్లి, తిరిగి సిరికొండకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అమ్మకపేట బస్టాండ్ వద్ద వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మంతెన రమేష్ అనే వ్యక్తి కారును, అదే గ్రామానికి చెందిన కొడిచెర్ల మధు అతివేగంగా కారు నడుపుకుంటూ వచ్చి ఎదురుగా ద్విచక్రవాహనం ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తాళ్లపల్లి లక్ష్మీతో పాటు ఆమె కుమారుడు తాళ్లపల్లి సిరోజ్ ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిని వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ తాళ్లపల్లి లక్ష్మీ మృతి చెందింది. గాయపడిన ఆమె కుమారుడు తాళ్లపల్లి సిరోజ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. మృతురాలి భర్త తాళ్లపల్లి గంగాధర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు.

# చందుర్తి రైతు వేదికలో వెబ్ కెమెరా చోరీ

**పోలీసులకు ఫిర్యాదు**

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదినుంచి గుర్తు తెలియని వ్యక్తులు వెబ్ కెమెరా ఎత్తుకెళ్లిన సంఘట గురువారం చర్చనీయాంశంగా మారింది. రైతు వేదిక నుంచి నుంచి దొంగలు కెమెరా ఎత్తుకెళ్లే సమయంలో కెమెరా క్యాప్ రైతువేదిక ఆవరణలో పడేసి వెళ్లడంతో కెమెరాను లోపలికి వెళ్లి చూడగాఏఈవోకు కనిపించ లేదు. క్యాప్ తో పాటు కెమెరాను ఎక్కడైనా పడేసివెళ్లారా అని ఏఈవో రెండు గంటల పాటు వెతికిన లభ్యం కాలేదు.దీంతో ఏఈవో యోగేశ్వర్ చందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుతెలిపారు. కాగా ఈ కెమెరా విలువ సుమారు రూ.లక్ష 50వేల వరకుఉంటుందని భావిస్తున్నారు. కాగా చందుర్తి రైతు వేదికలో వెబ్ కెమెరాచోరీకి గురి కావడం వ్యవసాయ సిబ్బందిని కలవరానికి గురి చేస్తుంది, కెమెరా కోసం ఏఈవో రెండు గంటల పాటు వెతికిన లభ్యం కాలేదు.దీంతో ఏఈవో యోగేశ్వర్ చందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుతెలిపారు. కాగా ఈ కెమెరా సామాగ్రి ఉన్నాయా అవి కూడా చోరీకి గురైయ్యాయన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# పురుగుల మందు తాగి జీపి కార్మికుడు మృతి

**-- కేసు నమోదు... సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్ పురుగుల మందు తాగి మరణించాడు. తన తల్లి కుమ్మరి శోభ భర్త మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్ (30) అను అతడికి వంగపల్లి గ్రామానికి చెందిన రుక్మిణి అనే ఆమెతో ఏడు సంవత్సరాల క్రితం వివాహం అయింది. వారికి ఒక బాబు, ఒక పాప సంతానం. అయితే గత కొన్ని రోజుల నుండి తన కోడలు అదే గ్రామానికి చెందిన గాజుల అరవింద్ అను అతడితో అక్రమ సంబంధం పెట్టుకోగా, ఇట్టి విషయంలో తన కొడుకుతో తరచూ గొడవలు జరుగుచున్నవని, ఈ విషయమును మనసులో పెట్టుకొని తన కొడుకు శ్రీకాంత్ మనస్థాపానికి గురై తేది 30.12.2025న పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ బుధవారం ఎంజీఎం వరంగల్ లో చనిపోయాడని, తన కొడుకు మృతికి కారణం తన కోడలు రుక్మిణి, గాజుల అరవింద్ లు కారణమని శ్రీకాంత్ తల్లి శోభ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

**CHANGE OF NAME**

I, SANDI MALLAREDDY S/o. SANDI MOHAN REDDY, H.No. 1-62, Narsimhuni peta (V), Pegadapally (M), Jagitial (D), T.G. I have changed my name as NALUVALA MALLA REDDY S/o. NALUVALA MOHAN REDDY (New name) for all future purposes.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు టీవి బహుకరణ

మేడిపల్లి ::ప్రభాత వార్త




మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో లయన్ గుండేటి మురళి విజయ పాఠశాలలో జరుగుతున్న వినూత్న కార్యక్రమాలను చూసి,పిల్లలకు డిజిటల్ విధానంలో బోధన అందించాలనే లక్ష ్యంతో 43 ఇంచ్ వన్ ప్లస్ టీవీ ని అందించారు. జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం ద్వారా విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుంటారని తెలపారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీమతి యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తెస్తే తప్పకుండ పరిష్కరిస్తామన్నారు.సర్పంచ్ ఉప సర్పంచ్ అనుమల లక్షి ్మ శంకర్,దాత గుండేటి మురళి విజయలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి డీసీఎంసీ గి.వినోద్ ,లయన్స్ క్లబ్ సభ్యులులతో పాటు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు రోజా రాణి, వెంకటేష్ , నరేంద్ర, చంద్ర శేఖర్,కమలాకర్, శ్రీను, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు..

## జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణలను రక్షి ంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన,వేగ నియంత్రణ, ట్రాఫిక్ సంకేతాల పాటింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్‌లు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు..ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఎం వి ఐ ప్రమీల,రవాణా శాఖ మెంబర్ శ్రీనివాస్, మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట

**ఆదనపు కలెక్టర్ రాజా గౌడు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ రంగంలోనే ఉన్నారని,అందరి సమిష్టి కృషితో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే విద్యలో నంబర్ వన్ స్థానంలో నిలబెడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందనిఅందరికీ సమానమైన,నాణ్యమైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ను ప్రారంభిస్తుందన్నారు పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు అనంతరండి ఇ ఓ రాము , రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థిక సహాయాన్ని మరింత పెంచాలని కోరారు. రాష్ట్ర విద్యా బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలిని,జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తామని ప్రకటించారు జిల్లాలోని ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను, పాఠశాలల్లో ఇంకా మెరుగుపరచాల్సిన మౌలిక సదుపాయాలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం

**సర్పంచి శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన**

**బీసీ సంక్షేమ సంఘం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేడ గోని శ్రీనివాస్ గౌడ్ ను నూతన సంవత్సరం గురువారం రోజున జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురుమ మధుకర్ లు సర్పంచ్ని సన్మానించి గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆకాంక్షి ంచారు. గ్రామంలో అనేక సమస్యలకు సర్పంచి పరిష్కార కర్త కాబట్టి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతతో నిర్వర్తించాలని అభిప్రాయపడ్డారు. బహుజన ఉద్యమాల పట్ల అభిమానంతో ఉండే సర్పంచి శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో బీసీల ఐక్యతకు తీవ్రంగా ప్రయత్నిస్తామని తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.

## విద్యుత్ షాకుతో దూడ మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వెల్జి పూర్ గ్రామ ములో విద్యుత్ షాకుతో గురువారం దూడ మృతి చెందిన ట్లు సమాచారం. గ్రామ రైతు మందాటి కనక రెడ్డి కి చెందిన తన పొలం వద్ద దూడ కరెంట్ షాకుతో మృతి చెందడముతో ఆవేదన గురి అయ్యాడు. దాదాపు 20వేల విలువ గల దూడ మృతి చెందడం బాధాకరంగా ఉందని రైతు కనక రెడ్డి వాపోయారు.

# కోరుట్ల వార్త

## వైభవంగా లక్ష పుష్పార్చన

కోరుట్ల, టౌన్,ప్రభాత వార్త



తెలంగాణ రాష్ట్రం లోనే అపర శబరిమలగా వెలుగొందుచున్న కోరుట్ల పట్టణానికి నైరుతి దిశ లో అయ్యప్ప గుట్ట పై వెలసిన అయ్యప్ప దేవాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయ ప్రధాన అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో మూల విరాట్టుకు ఫల పంచామృత అభిషేకాదులు జరిపారు.అనంతరం స్వామి వారికి పుష్ప యాగం నిర్వహించారు.అన్న దాతలుగా ముక్కెర చంద్ర శేఖర్ లత, దండికే వెంకటేష్ భావన దంపతులు వ్యవహారించారు.ఆలయ ఆవరణలో నిర్మించానున్న శివాలయానికి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజన 5లక్షలు, అంబటి శ్రీనివాస్ లత 5లక్షలు, జంబర్తి రమేష్ వర్ష 5లక్షలు, కొత్త సురేష్ స్వరూప 5లక్షలు, చలిగంటి వినోద్ పావని 5లక్షలు, పిన్నంశెట్టి శ్రీనివాస్ జ్యోతిర్మయి 5లక్షలు, మంచాల రాజలింగంపద్మ 5లక్షలు, ఎలుగూరి సంతోష్ దంపతులు 5లక్షలు విరాళాలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చిద్రాల నారాయణ, నాగరాజు, కృష్ణ, గ్యాద సాయి స్వాములు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు 2026కు ఓటర్ జాబితాలు సిద్ధం

కోరుట్ల, ప్రభాత వార్త



కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ ఎన్నికలు 2026సంవత్సరానికి గాను మున్సిపల్ పరిధిలోని 33వార్డ్ లకు ముసాయిదా ఓటర్ జాబితాలు సిద్ధం చేసినట్లు కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలు ప్రజల పరిశీలనార్థం కోరుట్ల ఆర్డీవో, తహసీల్దార్ మరియు మున్సిపల్ కార్యాలయాల్లో నోటీస్ బోర్డులపై అందుబాటులో ఉంచామని మున్సిపల్ పరిధిలోని ఓటర్లు పైన తెలిపిన కార్యాలయాల్లో జాబితా చూసుకొని ఏవైనా మార్పులు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో తమ అభ్యర్థనలను సమర్పించవచ్చునని కావున అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పత్రిక ప్రకటనలో కోరారు.

## సృజనాత్మకత పెంపొందించేదేగణిత మేళా

**ఎంఈవో ఆకుల. లక్ష్మి నర్సయ్య**

మేడిపల్లి:ప్రభాత వార్త



మండలం లోనికొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం గణిత మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఆకుల లక్షి ్మ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించే కార్యక్రమం గణిత మేళా అని,యూకేజీనుండి 5 వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన 60 రకాల గణిత నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల.కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రోజా రాణి, నరేంద్ర, వెంకటేష్ దిళిశి చంద్రశేఖర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఒకే రోజు తండ్రి.. కొడుకులు మృతి

## -గ్రామంలో చోటు చేసుకున్న విషాదఛాయలు

## -కుటుంబంలో మిన్నంటిన రోదనలు

రామగిరి, ప్రభాతవార్త:

నూతన సంవత్సరం రోజున ఆనందంగా గడపవలసిన ఆ కుటుంబంలో తండ్రి, కొడుకు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామగిరి మండలంలోని నాగపల్లి గ్రామానికి చెందిన ఎరుకల రాజేశం (56) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, అతని రెండో కుమారుడు ఎరుకల శ్రీకాంత్(37) సంవత్సరాలు చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గుండె పోటుతో గురువారం మృతి చెందారు. ఒకేరోజు తండ్రి కొడుకు మృతి చెందడంతో ఆ గ్రామం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. ఒకే కుటుంబంలో రెండు మరణాలు సంభవించడం నిజంగా దురదృష్టకరం, విధి ఆ కుటుంబంపై పగబట్టింది. ఒకప్పుడు గౌరవప్రదమైన ఉద్యోగాలు చేసుకుంటూ జీవించిన ఆ తండ్రి కొడుకులను నిరుద్యోగం కోలుకోలేని దెబ్బతీసింది. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ.. చివరికి ఒకే రోజు తండ్రీకొడుకులు మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేనిదైంది. ఎరుకల రాజేశం, అతని కుమారుడు ఎరుకల శ్రీకాంత్ గతంలో స్థానికంగా ఉన్న ఒక




ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో ఉద్యోగాలు చేసేవారు. కొన్నేళ్ల పాటు సాఫీగా సాగిన వారి జీవితం.. ఆ కంపెనీ ప్రాజెక్ట్ ముగిసిపోవడంతో తలక్రిందులైంది. కంపెనీ మూతపడటంతో తండ్రీ కొడుకు లిద్దరూ ఉపాధి కోల్పోయారు. శ్రీకాంత్ వేరే చోట ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ఎక్కడా పని దొరక్కపోవడంతో తీవ్ర నిరాశకు లోనయ్యాడు. మేస్త్రీ పనికి వెళ్తూ కుటుంబాన్ని పోషించేవాడు. తండ్రి కొడుకుల మరణించడం తో ఆ ఆ కుటుంబం దిక్కులేనిదైంది. ఒకే ఇంట్లో రెండు శవాలను చూసి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నం టాయి. అనాథలైన పిల్లలు.. గూడు చెదిరిన కుటుంబం శ్రీకాంత్ మరణంతో అతని భార్య, ఇద్దరు చిన్న పిల్లలు (8 ఏళ్ల కూతురు, 5 ఏళ్ల కొడుకు) దిక్కులేని వార య్యారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న మామగారు, భర్త ఇద్దరూ ఒకేసారి దూరం అవ్వడంతో ఆ ఇల్లాలు గుండెలు బాదుకుంటూ విలపిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. ప్రభుత్వం లేదా దాతలు స్పందించి, ఆదరణ కోల్పోయిన ఆ చిన్నారులను, నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### ప్రజల కంటి ఆరోగ్యానికి లయన్స్‌క్లబ్ విజన్ కేర్ సేవలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సవేర ఆప్టికల్స్ లయన్స్ విజన్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందుతూ విజయవంతంగా కొనసాగుతున్నట్లు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ తెలిపారు. గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో క్లబ్ కార్యదర్శి మరియు నేత్రవైద్య సహాయకులు అబ్దుల్ వాసే కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం వరంగా మారిందని పేర్కొన్న ఆయన, ముఖ్యంగా కంటిలో పొర (క్యాటరాక్ట్) ఉన్న రోగులకు ఉచిత రవాణా, భోజన వసతులతో పాటు పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవల ద్వారా జిల్లాలోని అనేక మంది పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన దృష్టిని పొందుతూ సాధారణ జీవనానికి తిరిగి చేరుకుంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారు భయపడకుండా శస్త్రచికిత్సకు ముందుకు రావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. లయన్స్‌క్లబ్ విజన్ కేర్ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడటమే కాకుండా, సమాజంలో సేవా భావాన్ని మరింత బలోపేతం చేస్తోందని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# విజేత ప్రణవికి సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తమిళనాడు రిం ఫైర్ అండ్ ఎయిర్ ఫైల్స్ బెంచ్ రెస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఫస్ట్ ఓపెన్ నేషనల్ మల్టీ టార్గెట్ స్పోర్ట్ ఛాంపియన్‌షిప్ 2025 బెంచ్ రెస్ట్ షూటింగ్ లో మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన ఎలగందుల శేఖర్ మాధురి దంపతుల కుమార్తె ఎలగందుల సాయి ప్రణవి కాంస్య పతకం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ప్రాంగణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో క్రీడాకారిణి సాయి ప్రణవిని వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి జాతీయస్థాయిలో విజయం సాధించి మండలానికి రాష్ట్రానికి గొప్ప పేరు తీసుకొచ్చినందుకు అభినందిస్తూ విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి కనబరిస్తే భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా ఎదుగుతారని యువత చెడుదోవ పట్టకుండా వారికి నచ్చిన క్రీడలో నైపుణ్యం సాధించి వివిధ పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే రాబోవు కాలంలో తెలంగాణ ప్రభుత్వంలో కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడాకారిణి సాయి ప్రణవి మండల కేంద్రంలోని వేద వ్యాస హై స్కూల్ పూర్వ విద్యార్థిని అయినందున ప్రణవిని పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ డైరెక్టర్ గుర్రం దివాకర్ మరియు ప్రిన్సిపల్ కోటసదయ్య లు శాలువాతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బంగారి రమేష్ ఆరెల్లి రమేష్ జిన్నా రామచంద్ర రెడ్డి, గాజుల మోహన్ పోశాల శైలజ సదానందం కొత్తూరు లక్ష్మీ మ్రుండయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాయమలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజన వేణ సదయ్య స్థానిక ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మొగిలి సదానందం వేదవ్యాస హై స్కూల్ డైరెక్టర్ గుర్రం దివాకర్ దాగేటి రామచంద్రం ఎనగంటి రవి పొట్టాల ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ స్నేహితుని జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్

### -ఘన నివాళులు అర్పించిన స్నేహితులు



**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు వరికుప్పల రఘుపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. అతని జ్ఞాపకార్థం ప్రాణ స్నేహితులు గురువారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మైదానం ఆవరణలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ముందుగా రఘుపతి చిత్ర పటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులు అర్పించిన అనంతరం టోర్నమెంట్ ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 21 టీములు పాల్గొన్నాయి హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో గొల్లపెల్లి సీనియర్ టీమ్ మరియు చెందోలి తలపడ్డాయి. చెందోలి టీమ్ ప్రథమ ప్రైజ్ గెలుపొందాయి. రెండవ బహుమతి గొల్లపల్లి సీనియర్ టీమ్, తృతీయ బహుమతి రఘుపతి టీమ్ గెలుపొందాయి. ప్రథమ విజేతకు 5 వేల రూపాయల తో పాటు మెమొంటో, రెండవ బహుమతి 3 వేల రూపాయలు, తృతీయ బహుమతి రెండువేల రూపాయలను విజేతలకు నిర్వాహకులు బహుమతి ప్రధ్నాన చేశారు. బహుమతి ప్రధాన అనంతరం రఘుపతి ఆత్మ శాంతి కోసం నిమిషం పాటు మౌనం పాటించారు. క్రీడాకారులకు దాతలు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి ప్రాణ స్నేహితులు, గ్రామస్తులు, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:




పిఆర్‌టియు టిఎస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో దాదాపు 39వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, ప్రతి నెల మొదటి తారీఖున వేతనాలు చెల్లించడం జరుగుతుందని, అలాగే పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రతి నెల 700 కోట్లు గ్రీన్ ఛానల్ ద్వారా కేటాయిస్తున్నామని తెలిపారు. పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు గన్నమనేని శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు, నూతన పిఆర్‌సి అమలు, ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిప్ప యాదగిరి, ఆలూరి ఆనంద రావు, పులి రాజగౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేడిశెట్టి మహేష్, జక్కన నవీన్, వేములవాడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లావు కిరణ్ కుమార్, రమేష్, రాంప్రభూ, మధూకర్, చందుర్తి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, సిరిసిల్ల మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బోయినపల్లి మండల అధ్యక్షులు రఘునాథ్, జిల్లా, రాష్ట్ర బాధ్యులు జువాడి అనిల్ కుమార్, రవీందర్ రెడ్డి, గుండెల్లి ప్రకాష్, ఉప్పుల మహేష్, భూపతి నాయక్, రవి, అంజయ్య తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం

### -సర్పంచి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేద గోని శ్రీనివాస్ గౌడ్ ను నూతన సంవత్సరం గురువారం రోజున జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురుమ మధుకర్ లు సర్పంచ్ని సన్మానించి గ్రామ అభివృద్ధిలో మరుకుగా పాల్గొని పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో అనేక సమస్యలకు సర్పంచి పరిష్కార కర్త కాబట్టి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతతో నిర్వర్తించాలని అభిప్రాయపడ్డారు. బహుజన ఉద్యమాల పట్ల అభిమానంతో ఉండే సర్పంచి శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో బీసీల ఐక్యతకు తీవ్రంగా ప్రయత్నిస్తామని తాడూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్న ప్రసాదం

### -మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త:

మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి, అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి పట్టణానికి చెందిన మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా. పట్టణానికి చెందిన సుమారు 25 మంది స్వాములకు బిక్ష చేశారు.స్వయంగా అయ్యప్పలకు వడ్డించి తాను భిక్షను తిని మత సామరస్యాన్ని చాటి అందరికి ఆదర్శంగా నిలిచాడు. మతాలను పక్కనపెట్టి ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అయ్యప్ప మాల ధారణ సమయంలో ముస్లిమ్ సోదరులు ఎవరో ఎకరు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారని తెలిపారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు గురువారం అన్న ప్రసాదం చేయించడం చాలా సంతోషంగా ఉందని మతాలను పక్కన పెట్టి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు



ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. అయ్యప్ప స్వాములు మతసమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు ఏరిమెలిలో ఉన్న వావరు స్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి పౌండేషన్ ఏర్పాటు అబినందనీయం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి పౌండేషన్ ఏర్పాటు అభినందనీయమని సర్పంచ్ చిట్యాల రాజారాం అన్నారు.ఈసందర్భంగా గ్రామంలో మల్లికార్జున పౌండేషన్ కార్యాలయంను, పౌండేషన్ అద్యక్ష కార్యవర్గ సభ్యులతో,ఉప సర్పంచ్ కసాడి తిరుపతితో కలిసి గురువారం సర్పంచ్ రాజారాం ప్రారంభించారు. అనంతరం కమిటీ ప్రకటించారు.వ్యవస్థపక అధ్యక్షులు లక్కం మహిపాల్ యాదవ్, గౌరవ అధ్యక్షులు చౌటుపల్లి అంజయ్య,ఉపాధ్యక్షులు కాసాడి తిరుపతి,లక్కం వినోద్, క్యాషియర్ మొండి గంగామల్లయ్య,జనరల్ సెక్రటరి మొండి మురళి, ముఖ్య సలహా దారులు లక్కం మధు,వేముల స్వామి, కోశాధికారి చేన్నవేణి బాలరాజు,బండ శ్రీను,కో ఆర్డినేటర్ గుజ్జకర్ల మనోహర్ లను నియమించారు.ఇందులో భాగంగా నిరుపేదలకు స్వేటర్స్,దుప్పట్ల పంపిణీ



చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,వీడిసి అధ్యక్షులు పుర్రె రమేష్, నాయకులు దుద్దుల తిరుపతి,కాటిపెల్లి సురేష్,బండ రాజేందర్,మొండి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశువైద్య అధికారిని కలిసిన వెటర్నరీ అసోసియేషన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ లను జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి,జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అశోక్,ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రాకేష్,వివిధ మండలాల డాక్టర్లు సంతోష్ దివ్యశ్రీ,రవీందర్,వేణుగోపాల్,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు ఆదేశానుసారం..మున్సిపల్ కమిషనర్ మోహన్,మున్సిపాలిటీ సిబ్బందిని గురువారం మున్సిపల్ కార్యాలయంలో కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,పుల్లూరి వెంకటేష్10 వ వార్డ్ ఇంచార్జ్ నునుగొండ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న ఆలయానికి భక్తుల తాకిడి

### - నూతన సంవత్సరంతో భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమన్న ఆలయానికి గురువారం భక్తుల తాకిడి పెరిగింది. నూతన సంవత్సరం కావడంతో రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. క్యూలైన్ల ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో కోడె మొక్కులు, సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాల మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. దాదాపు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



# మెట్‌పల్లి వార్త

## పవన్ కళ్యాణ్ పర్యటన పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొండగట్టులో రేపు జరగబోయే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన పోస్టర్ ను జన సేన పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ ఒడ్నాల రామారావు మెట్ పల్లి పట్టణం లో ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్లుగా కొండగట్టు అభివృద్ధి కి ఏ ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. టీటీడీ నిధుల ద్వారా పవన్ కళ్యాణ్ 35.18 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయమని కొనియాడారు. జన సేన సైనికులు ఆంజనేయ స్వామి భక్తులు పర్యటన లో అధిక పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏనుగందుల అజయ్,ఆనంద్ రాజు,ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, రాజేందర్,గంగాధర్, మోహన్,సత్తయ్య, లింగమూర్తి జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యుత్ తాత్కాలిక ఉద్యోగికి ఆర్థిక సహాయం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వేములకుర్తి గ్రామం లో గత కొన్ని నెలల క్రితం విద్యుత్ శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేస్తున్న సంబారి హరీష్ కరెంట్ స్తంభం మీద నుంచి ప్రమా దవశాత్తు పడటంతో వెన్ను పూసకి గాయం అయి చికిత్స పొందుతున్నాడు. అతని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వేముల కుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తోటి మిత్రులందరి సహకారం తో 15000 రూపాయలను సహాయం గా అందించారు. శ్రీకాంత్ తో పాటు ఆయన మిత్రులు పాల్గొన్నారు.

## వేంపేట సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వేంపేట సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి లను గ్రామంలోని రెడ్డీస్ కుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ పాలకవర్గం అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంఘసభ్యులు ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ..తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ..ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, నిస్పక్షపాతంగా గ్రామభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో రెడ్డి కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవా**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్ధంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**పేరుకుపోయిన చెత్తాచెదారము తొలగింపు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం నాగంపేట పంచాయతీ పరిధిలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గురువారము తొలగించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ప్రోక్లైన్ ద్వారా శుభ్రం చేస్తూ డాక్టర్ల ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలో మురికి కాలువలు అధ్వానంగా ఉండి మురికి నీరు ఎక్కడికి అక్కడే పేరుకపోగా తాత్కాలికంగా మురికి నీరు పోయే విధంగా కాల్వలను శుభ్రం చేశారు.



మూడేళ్లుగా గ్రామంలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయిందని మూడు రోజులుగా గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. పారిశుద్ధ్య నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పంచాయతీ కార్మికులకు చలి కోటులు అందజేత




**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి 4వ వార్డు సభ్యుడు గురువారం చలి కోటులను అందించారు.అను నిత్యం గ్రామాన్ని చలిని సైతం లెక్కచేయకుండా పరిశుభ్రతతో పాటు సుందరంగా తీర్చిదిద్దుతున్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మాందాల నరేందర్ స్వంత ఖర్చులతో సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ వంశీ,కార్యదర్శి తిరుపతి,రంజిత్ పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుండి విముక్తి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట గ్రామములో ప్రజలు ఇబ్బందులు పడుతున్న కుక్కల నుండి స్థానిక సర్పంచ్ రాజు వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టారు.రోజు రోజుకు పెరుగుతున్న కుక్కలను గురువారం ఒక్కరోజే దాదాపు 90కి పైగా పట్టుకొని జంతు సంరక్షణ కేంద్రానికి కుక్కలు పట్టే వారు తరలించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.రెండు మూడు రోజుల్లో గ్రామములో ఉన్న అన్ని కుక్కలను పట్టి వాటి సంరక్షణ కేంద్రానికి తరలించడం జరుగుతుందన్నారు.అదే విధంగా వాటితో పాటు పందులను, కోతులను కూడా గ్రామములో పూర్తిగా లేకుండా తరలిస్తామని సూచించారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వెల్జీపూర్,దాచారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం సైకిళ్ళు అందజేశారు.కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ చొరవతో రెండు పాఠశాలల పదవతరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచులు నవీన్, రేణుక చేతుల మీదుగా సైకిళ్ళు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంపిణి చేయడం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం తరపున పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

**మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు**

**నిడమనూరు ప్రభాతవార్త జనవరి1**

మండలంలోని శాఖాపురం గ్రామంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న పేద విద్యార్థులకు కమ్మ సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు అన్నారు. కమ్మవారి సంఘం నల్లగొండ జిల్లా కమిటీ, మిర్యాలగూడ కమ్మవారి సంఘం సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చేకాపురం గ్రామంలో నలుగురు కమ్మ పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల చొప్పున 40000/ వేల రూపాయల చెక్కులను ఆర్థిక సహాయం గురువారం మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. కమ్మ సంఘం కమిటీ వారు విద్యార్థులు తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కమ్మ సంఘం కోశాధికారి . పరిమి రామ అవతారం, శాఖాపురం సర్పంచ్ చేకూరి సూర్యనారాయణ, నాయకులు కట్టా నరసింహారావు, చేకూరి సుధాకర్, మేక సత్తిబాబు కమ్మ సంఘం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రికి, ఐటీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

**పలు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్ ఠాకూర్ భేటీ...**

**..గోదావరిఖని ,ప్రభాతవార్త: .**



....తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఐటీ శాఖ మంత్రి మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి నూతన సంవత్సర సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ కొత్త సంవత్సరం సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలుకావాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం.ఈ భేటీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర వేళ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పాలన సాగిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

## లక్ష్మీనగర్‌లో నూతన సంవత్సర వేడుకల్లో మనాలి

**ఠాకూర్ ప్రజలతో కలిసి కేక్ కట్..పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు...**

**.గోదావరిఖని ,ప్రభాతవార్త: ..**



..నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని ప్రాంతంలోని లక్ష్మీ ్మనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు, ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆశ, వెలుగులు నింపాలని ఆకాంక్షి ంచారు. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రాంత అభివృద్ధి మరింత వేగంగా సాగాలని కోరారు.అనంతరం గోదావరిఖని చౌరస్తాలోని పోచమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వ్యాపారస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అధికారులకు, ఉద్యోగస్థులకు సిబ్బందికి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై కేక్ కట్ చేసి జిల్లా అధికారులకు, ఉద్యోగస్థులకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ2025 సంవత్సరంలో ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో జిల్లా అధికారులు మరియు ఉద్యోగస్థులు పరస్పర సహకారం తో విజయవంతం అయ్యామని తెలిపారు.అదే ఉత్సాహంతో 2026



సంవత్సరంలో కూడా పనిచేసే జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అందరు యోగ, వ్యాయామం, ఉదయం నడక చేయాలని ప్రతిరోజు తీసుకునే ఆహారం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కొత్త సంవత్సరంలో అందరికి శుభం కలగాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఆయా రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఆశించారు.ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు, ఉద్యోగస్థులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంగేళ, కమ్మునూర్‌లో ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులకు 10 లక్షలు మంజూరు

## రైతులు సమస్య తెలపగానే స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని మంగేల, కమ్మునూరు గ్రామాలలోని ట్రాన్స్ఫార్మర్ లను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి కాపర్ వైర్ ను దొంగిలించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగేలా గ్రామ సర్పంచ్, కమనూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్ల డ్యామేజ్ తో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. బుధవారం రోజున బీర్పూర్ మండలంలో పర్యటించిన జీవన్ రెడ్డి పర్యటనలో భాగంగా మంగేళ, కమ్మునర్ గ్రామ సర్పంచులు రైతులతో విచారించి రబి సీజన్లో రైతులు సమస్యలు ఎదుర్కోవద్దని వెంటనే ట్రాన్స్ఫార్మర్లను మరమత్తులు చేపించాలని 10 లక్షల నిధుల మంజూరు పేపర్లను వారికి అందజేసి రెండు గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించి తక్షణ మనవత్తులు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రైతులు సమస్యల్లో ఉన్నారని తెలుపగానే నేనున్నానంటూ రైతులకు అండగా నిలుస్తూ రైతుబంధు నాయకుడిగా జీవన్ రెడ్డి మన్ననాలు అందుకుంటున్నారు. రైతులు తమ సమస్య చెప్పగానే స్పందించి వెనువెంటనే వాటి మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి మంగేలా కమ్మనూర్ గ్రామ సర్పంచులు రైతులు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగేల గ్రామ ఉప సర్పంచ్ విరేష్, రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ పరిషత్ కార్యాలయంలో రూరల్ మండలానికి చెందిన 83 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా మంజురైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ చేతుల మీదుగా గురువారం రోజున లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తో నిరుపేదల సొంతింటి కల సాకారం కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తోంది అన్నారు.జిల్లాకు 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా జగిత్యాల మండలంలో 794 మంజూరు కాగా 529 ఇండ్లకు పనులు జరుగుతుండగా408 ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు జమవడం 266 ఇండ్లు పట్టాలు పంపిణీ కాగా ఇంకా పనులు మొదలు కాలేదు అనిప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు.కొన్ని సాంకేతిక కారణాలతో లబ్ధిదారులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ కాక ఇబ్బందులు వచ్చాయని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఎల్2, ఎల్ 3 లో ఉన్న వారికి మంజూరు చేయటం సాంకేతిక సమస్య వస్తుందని ప్రజా ప్రతినిధులు అధికారులు ఆలోచన చేయాలని అన్నారు.ఇండ్ల నిర్మాణం లో ఇసుక మట్టి విషయం లో ప్రభుత్వం



పేద ప్రజల పక్షాన ఉందని ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఎన్నికల వరకే రాజకీయాలు అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,మండల ప్రత్యేక అధికారి డా.నరేష్,ఎంపీ ఓ రవి బాబు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన పిఆర్‌టియు టి ఎస్ జిల్లా శాఖ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

నూతనంగా ఎన్నికైన టియూడబ్ల్యూజే (ఐజేయు ) అనుబంధం జగిత్యాల ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన పిఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు ఎవిన్ రాజు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కందు కూరి శశిధర్ కోశాధికారి బోయిని పెల్లి శ్రీధర్ రావు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# జగిత్యాల వార్త

## సర్పంచ్ దంపతులను సన్మానించిన జెడ్పీహెచ్ఎస్ బృందం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా సర్పంచిగా ఎన్నికైన నోముల రమ్యశేఖర్ రెడ్డి సర్పంచ్ దంపతులను అంతర్గాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నోముల రమ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఉన్నతికి అన్నివేళలా అండగా తోడుగా ఉంటానని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు చీటి భూపతిరావు,బాలె సరోజ, ఎర్రోజు అనిత,మాడ రజనీకర్ రెడ్డి,బోగ రాజేందర్,వ్యాయమ ఉపాధ్యాయుడు కోటేశ్వర్ రావు, ఫకృద్దీన్,శరత్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కొలెపాక కవిత మల్లేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కరీంనగర్లోని తన నివాసంలో సర్పంచ్ కవిత మల్లేశం కు ఎమ్మెల్యే కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుదని పేర్కొన్నారు చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు

## కోత విధించిన పెన్షన్లకు రూ.25 కోట్ల వడ్డీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కరోనా కాలంలో 2020 మార్చి నుంచి మే నెల వరకు రాష్ట్రంలోని పెన్షనర్లకు కోత విధిం చిన పెన్షన్కు ఆరు శాతం వడ్డీ చెల్లించాలని నిర్ణయించినందుకుసీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కలకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పెన్షనర్ల సంఘ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. కోత విధించిన పెన్షన్ మొత్తాలను ప్రభుత్వం విడుదల చేసిందని, దానికి ఆరు శాతం వడ్డీ కింద రూ. 25 కోట్లు చెల్లించేలా ఆర్థికశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసిందని హరి అశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

## ప్రమాద రహితమే లక్ష్యం కావాలి

### నెల రోజులపాటు వాహనదారులకు అవగాహన కల్పిస్తాం ప్రతిజ్ఞ చేయించిన డిటిసి పురుషోత్తం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రమాద రైతు రాష్ట్రంగా తీర్చిదిద్దడమే డ్రైవర్ల లక్ష్యం కావాలని కరీంనగర్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ (డిటిసి) పురుషోత్తం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జనవరి ఒకటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలను కరీంనగర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో గురువారం డిటిసి పురుషోత్తం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో, దరఖాస్తుదారులతో



ప్రతిజ్ఞ చేయించారు. డిటిసి పురుషోత్తం మాట్లాడుతూ ప్రమాద రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీటిని నివారించేందుకు రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను కరీంనగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిమితికి మించి వ్యక్తులను రవాణా చేయవద్దని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను, లైసెన్సు లేకుండా, ఓవర్ లోడ్ తో వాహనాలను నడపవద్దని సూచించారు. సుప్రీంకోర్టుతో పాటు ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి, రవాణా శాఖ కమిషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రవాణా శాఖ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవికుమార్, ఏఎంవీఐలు స్రవంతి, హరిత, ఏవో అశోక్, ఉద్యోగులు, హోమ్ గార్డులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## వైభవంగా తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

నుస్తులాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్, పర్లపల్లి గ్రామాల్లో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఇంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నుస్తులాపూర్ గ్రామంలో తన సొంత ఖర్చులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గతంలో ఉన్న వాటర్ ప్లాంట్ పాడవడంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం రామకృష్ణ కాలనీలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను నాగరాజ్, బిజ్జంకి శ్రావణ్, అనిల్, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కరీంనగర్ సివిల్ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ సౌజన్యంతో గుంటి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలలో గూడ సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్‌తో పాటు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు గుంటి లావణ్య మల్లేశం, నీలం చంద్రారెడ్డి, మక్తపల్లి ఉపసర్పంచ్ పెంట చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్. గౌడ్, మేడి అంజయ్య, గుంటి మధు, తమ్మనవేని రాజు యాదవ్, మహమ్మద్ నిస్సార్, రొడ్డా అనిల్, రాజేంద్రప్రసాద్, రమేష్ యాదవ్, తమ్మనవేని శ్రీను యాదవ్, అన్సర్, పోతు మహేష్, కొమ్ము కుమార్, కొయ్యాడ రాములు, కెమెరా బాబు, బూడిద శ్రీనివాస్, పార్నంది శ్రీనివాస్, పార్నంది జగదీష్, వేముల సంపత్, తుమ్మల రమేష్, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్‌తో పాటు యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాల ల్లోనే....

### తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాల ల్లోనే విలువలతో కూడిన విద్య నేర్పించబడుతుందని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను గురువారం నల్లగొండ జడ్పీ పాఠశాల విద్యార్థులకు అందించారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సైకిల్ పంపిణీ కార్యక్రమానికి అతిథిగా హాజరైన జగదీశ్వరాచారి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ను పెంచేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని కోరారు. కష్టపడి చదువుకొని 10 లో అత్యధికంగా మార్కులు తెచ్చుకున్నవారికి ఏదో ఒక సహాయం అందిస్తామని నల్లగొండ, మక్తపల్లి సర్పంచ్ లు ప్రకటించారు. మోదీ గిఫ్ట్ పేరిట ఉచితంగా సైకిల్ లను సంజయ్ కు 10/10 జీపీఏ సంపాదించి రిటర్న్ గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన నల్లగొండ సర్పంచ్ జింక మారుతి, మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, బాలయ్యపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానం చేసారు. జిల్లా ఈసి చింతం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మార్క హరి, ఓబీసీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, వార్డు సభ్యులు నారాయణపురం తిరుపతి, జాడి రాజు, స్థానిక బీజేపీ కార్యకర్తలు గాండ్ల రాము, ప్రదీప్ రెడ్డి, సాయి క్రిష్ణ, జక్కుల ప్రశాంత్, సుగుణాకర్, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన విద్యార్థులు

### ఆనందోత్సవాల మధ్య వేడుకలు...

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని వెల్ది గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని , నర్సరీ కేంద్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సందర్శించారు. పల్లె ప్రకృతి వనంలో ఉన్న వివిధ రకాల పండ్ల చెట్లు, పూల చెట్లను , అలాగే నర్సరీ కేంద్రంలోని మొక్కలను పరిశీలించి వాటి ఉపయోగాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. పల్లె ప్రకృతిలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో 60 రకాల వంటకాలను తీసుకొచ్చారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు పచ్చటి చెట్ల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణం లో వివిధ రకాల వంటలతో అందరూ కలిసి భోజనం చేశారు. పాఠశాల విద్యార్థులకు గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్ అరటి పండ్లను అందజేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్యలో న్యూఇయర్ వేడుకలను , ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్, వనజ, సురేఖ, శంకరమ్మ, శశికళ, వనిత, మజాహర్, వీణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, యూనిస్ పాషా, రఘురామ్ శర్మ, హరిప్రియ, సాహితీ, జూనియర్ అసిస్టెంట్ రజిత, సుదర్శన చారి, సబార్డినేటర్ శ్రీనివాస్, లచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గడమల్ల ధర్మేందర్, విద్యార్థులు పాల్గొన్నారు. పల్లె ప్రకృతిలో వేడుకలు ఆనందంగా ఉంది ..ఆర్. లిప్సి, 8వ తరగతి వెల్ది, ప్రభుత్వ హైస్కూల్.. విద్యార్థులందరం కలిసి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ కేంద్రం సందర్శించడం, అందులోని వివిధ రకాల చెట్లను ,మొక్కల ఉపయోగాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం, అలాగే పల్లె ప్రకృతిలో సాయంత్రం వరకు ఆటపాటలతో ఉపాధ్యాయులతో కలిసి ఆనందోత్సవాల మధ్య వేడుకలను







## కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### కేక్ కట్ చేసిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు





, సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ.. 2026 సంవత్సరం పోలీస్ కుటుంబాలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది అంకితభావంతో పనిచేసిన అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువవుతూ, మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీం రావు లతో పాటు ఏసీపీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు , కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భీమా కోరెగావ్ మహర్ శౌర్య దివస్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు 8వ డివిజన్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం మాల కులాల యునైటెడ్ ఫోరం, అంబేద్కర్ యువజన సంఘం, ఫ్రగుల్ ఫర్ జస్టిస్‌సంయుక్తంగా ఆధ్వర్యంలో నిర్వహించిన మహర్ శౌర్య దివస్ కార్యక్రమానికి మాల కులాల యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, మాస్టర్ దయానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహర్ శౌర్య దివస్ యొక్క గొప్ప తనం గురించి ప్రసంగించారు. బహుజనులు రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంకేయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఫ్రగుల్ ఫర్ జస్టిస్ రాష్ట్ర కో కన్వీనర్ రౌతు రవికుమార్, తుడిచర్ల శ్రీనివాస్ గొట్టె సదానందం బాడిష రాహుల్, దాసం శ్రీధర్, దాసం లక్ష్మీరాజం, మధు, ముత్తమల్ల నిఖిల్, చిందం కరుణాకర్, వీర్ల అనిల్ కుమార్, దాసం ప్రేమ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్, జమ్మికుంటలో... బిజెపి జెండా ఎగురవేస్తాం..

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడమే కాకుండా హుజురాబాద్, జమ్మికుంటలో మున్సిపాలిటీలలో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్‌లో మున్సిపాలిటీ పరిధిలోని పలు బూత్ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రం రాజు సురేందర్‌రాజు, జీడి మల్లేష్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. అన్ని రకాల అభివృద్ధి హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేసిందేనని, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిందేమిలేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. శాసనసభ స్థానిక ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో బ్లాక్ మెయిల్ రాజకీయం చేసి గెలిచిన వ్యక్తి పాడి కౌశిక్‌రెడ్డి అని, ఆయన ప్రజలకు చేసిందేమిలేదని వారు దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సహకారంతో అభివృద్ధి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతామని, విజ్ఞులైన పట్టణ ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాడ గౌతంరెడ్డి, కంకణాల రమారెడ్డి, పల్లపు రవి, పోడేటి అనిల్, పతినత జనార్ధన్‌రెడ్డి, మోతే స్వామి, కొమ్ము అశోక్, గర్రెపెల్లి నిరూపరాణి, స్వరూపలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### -- ఎంవిఐ కంచి వేణు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. గురువారం జాతీయ రోడ్డు వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని, భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతి వేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రోడ్డు భద్రత పై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నామని వివరించారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని తెలిపారు. ప్రమాదాలను అరికట్టడం, వాహనాలు నడపడం, అతి వేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వాత ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. వేగాన్ని తగ్గించండని, ట్రాఫిక్ నియమాలు పాటించండని, సంకేతాల ప్రాముఖ్యతను తెలియజేయడం ప్రధాన లక్ష్యాల అవగాహన కల్పించడం అని తెలియజేశారు. అనంతరం లారీ డ్రైవర్స్, ఓనర్స్, రవాణా శాఖ ఆఫీస్ ఆవరణలో దరఖాసుదారులతో రవాణా భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, లారీ అసోసియేషన్ ఓనర్స్, డ్రైవర్స్ పాల్గొన్నారు.




## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సద్గురు వేద భారతి విద్యాపీఠం ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్ మాట్లాడుతూ భగవద్గీత సకల వేదాల సారమని, భగవంతుని గుణం, ప్రభావాలను వివరిస్తుందని, ఇది నిరూపమాన గ్రంథం అని అన్నారు. గీతా పఠనం ద్వారా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు జ్ఞాన సమపార్జన లభిస్తుందని, తన కర్తవ్యాలను గుర్తించే విధంగా చేస్తుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ జ్ఞానం ద్వారా పిల్లల అభివృద్ధి చెందుతారని, సనాతన ధర్మం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. కురుక్షేత్ర యుద్ధ సమయంలో కృష్ణుడు అర్జునుడికి చెప్పిన భగవద్గీత కేవలం ఒక మతానికి సంబంధించింది కాదని, విశ్వ మానవ కళ్యాణానికి దోహదం చేస్తుందన్నారు. మన దేశం ప్రపంచంలో సాంస్కృతిక విజ్ఞాన పరంగా శాస్త్ర రంగాలలో మేటిగా ఉండడానికి ఇది తోడ్పడుతుందని అన్నారు. ఎంఈఓ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో మనిషి తాను సాధించడానికి ఏం చేయాలి, ఎలా కష్టపడాలో, ధైర్యంగా, ఆలోచనపరంగా ఎలా ఉండాలో భగవద్గీత వివరిస్తుందన్నారు. గీత పఠనంతో మానవులలో సత్ప్రవర్తన పరివర్తన కలుగుతుందన్నారు. వేద భారతి ట్రస్ట్ ఫౌండర్ కూర్మాచలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగవద్గీత ఒక వర్గానికి చెందింది కాదని, ప్రపంచంలోని మానవులు పరివర్తన చెందడానికి సూచించే అనేక విలువైన భాష్యాలు ఉన్నాయన్నారు. ప్రజల్లో నైతికత, కర్తవ్యం పట్ల బాధ్యత పెంపొందిస్తుందన్నారు. కృష్ణుడు గీతలో చెప్పినట్లుగా మనిషి తనకు చేతనైన జ్ఞానాన్ని గాని, సహాయాన్ని గాని ఇతరులకు చేయాలని సూచించాడని, దానికి అనుగుణంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ట్రస్టు ద్వారా పిల్లల జ్ఞానాన్ని పెంచడానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భగవద్గీతలోని పలు శ్లోకాలను ద్రాక్షతాయి పూజిత, అవంతి, శ్రీవల్లి, తేజస్వి, శ్రీవాణి లు పఠించారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ గ్రామ సర్పంచ్ కాలువల సంపత్, ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి, తుమ్మనపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ రావు, కార్యదర్శి కోలా రామచంద్రా రెడ్డి, సమ్మిరెడ్డి, రాంప్రసాద్, రుక్మాకర్ పాల్గొన్నారు.








## జీపి కార్మికుడు శ్రీకాంత్ అంత్యక్రియలకు సర్పంచ్ సహాయం

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీకాంత్ గ్రామపంచాయతీ కార్మికునిగా పనిచేస్తూ మంగళవారం పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. కాగా గురువారం



శ్రీకాంత్ అంత్యక్రియలు జరిగాయి. తన దహన సంస్కారాలకు తక్షణ సహాయముగా గ్రామ సర్పంచ్ బండి వనజ - కళాధర్ ప్రభుత్వ నియమాలకు అనుకూలంగా పదివేల రూపాయలు, శ్రీకాంత్ పట్ల ప్రగాఢ సానుభూతితో మరొక పదివేల రూపాయలు కలిపి 20 వేల రూపాయలు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ వనజ కళాధర్ లకు మండల యూనియన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న కార్మిక సోదర, సోదరిమణులకు కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీకాంత్ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల యూనియన్ అధ్యక్షుడు శనిగరపు పురుషోత్తం, గౌరవ అధ్యక్షులు ఇసంపల్లి ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మాట్ల భాస్కర్, కోశాధికారి ముంద రాజు, బస్కుల రమేష్, శనిగరపు అజయ్, ఉప అధ్యక్షులు పుల్ల రమాదేవి, కవిత, ఇతర గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీ ఓటరు ముసాయిదా విడుదల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం హుజురాబాద్ మున్సిపాలిటీ 30 వార్డుల ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని మొత్తం 30 వార్డులకు సంబంధించిన చిత్తు ఓటరు ముసాయిదాను తయారు చేసి ప్రకటించడం జరిగిందని అన్నారు. ప్రకటించిన జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పట్టణాలన్నీ సందడిగా మారాయి.. యువత ఉత్సాహంతో ఉర్రూతలూగింది.. భక్తితో నిండిన ఆలయాలు...నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నగరాలు, పట్టణాలు వెలుగుల మయంగా మారాయి. యువత నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో కేకులు కట్‌చేశారు. అర్ధరాత్రి వేళ బాణసంచా కాల్పులతో ఆకాశం రంగుల వెలుగులతో మెరిసింది. పబ్‌లు, రెస్టారెంట్లు, డీజే కార్యక్రమాలు, కేరింతలతో నగరాలు దద్దరిల్లాయి.మరోవైపు రహదారులపై యువత 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ సందడి చేసింది. స్నేహితులతో కలిసి సెల్ఫీలు, శుభాకాంక్షల మార్పిడి, సంగీత నృత్యాలతో అర్ధరాత్రి వేడుకలు పరాకాష్టకు చేరాయి. ప్రధాన కూడళ్లు, వాణిజ్య ప్రాంతాలు కిటకిటలాడాయి.

### కిటకిటలాడిన ఆలయాలు

నూతన సంవత్సరాన్ని భక్తితో ఆరంభించాలన్న సంకల్పంతో ఆలయాలకూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులతో దేవాలయాలు మార్మోగాయి. కుటుంబసమేతంగా దర్శనాలు చేసుకుని కొత్త ఏడాదికి శుభారంభం కోరుకున్నారు

### ఇళ్ల ముంగిట హరివిల్లులు

గ్రామాలు, కాలనీల్లో ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు, హరివిల్లులు దర్శనమిచ్చాయి. దీపాల అలంకరణలతో నివాస ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. పిల్లల నవ్వులు, పెద్దల ఆశీర్వాదాలతో కొత్త సంవత్సరం ఉత్సాహంగా మొదలైంది.మొత్తంగా నూతన సంవత్సర వేడుకలు సంతోషం, భక్తి, ఉత్సాహాన్ని ఏకం చేస్తూ అంబరాన్నంటాయి.





# సీనియర్ కాంగ్రెస్ నేత శంకర్ మృతి పట్ల రాజ్ ఠాకూర్ దిగ్భ్రాంతి

**-కుక్కలగూడూరులో కుటుంబానికి పరామర్శ**

**-కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందన్న హామీ**

గోదావరిఖని ,ప్రభాతవార్త;



పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీకి అంకితభావంతో సేవలందించిన శంకర్ తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విషాద వార్త అందిన వెంటనే తన ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్‌ను కుక్కలగూడూరు గ్రామానికి పంపించారు. అక్కడ శంకర్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులను హృదయపూర్వకంగా పరామర్శించారు. ఈ తీరని లోటును ఎవరూ భర్తీ చేయలేరని, అయితే కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆమె భావోద్వేగంగా మాట్లాడుతూ, శంకర్ కేవలం నాయకుడే కాకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన పోరాట యోధుడని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ ఒక నిజమైన కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకర్‌కు చివరి నివాళులు అర్పించారు. ఈ ఘటనతో పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బాధిత కుటుంబాలకు బియ్యం, ఆర్థిక సహాయం

రామగిరి, ప్రభాతవార్త:



సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలంలోని పలు బాధిత కుటుంబాలకు బియ్యంతోపాటు ఆర్థిక సహాయం అందజేశారు. గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్‌కు చెందిన దాసరి శంకరయ్య, వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్‌లు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. ఒక్కొక్క కుటుంబానికి 25కిలోల బియ్యంతోపాటు రూ. 2వేల ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన గద్దం అక్కెమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా, కుటుంబాన్ని పరామర్శించి 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క వర ప్రసాద్, దాసరి రమేష్, తోడేటి మహేందర్, కల్లేపల్లి నర్సింగం, ఇరుగురాల చందర్, మధునయ్య, శ్రీనివాస్, ఒడెలు, పిడుగు సహదేవ్, శ్రీధర్, పిడుగు పోశాలు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో నూతన సంవత్సర వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయం ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను కష్టం అనుకోకుండా ఇష్టపడి పనిచేసి సాధించాలన్నారు. లక్ష్యసాధనలో పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగత రక్షణ అతి ముఖ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏజీఎం మాలోత్ రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు, డీజీఎం ఐఈడి చంద్రశేఖర్, డీజీఎం సివిల్ బాలరాజు, డీజీఎం రాం రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, డివైపీయం వేణుగోపాల్, వంశీధర్, ఎస్టేట్ అధికారిని సునీత, డీజీఎం క్వాలిటీ సుభాష్, డీజీఎం ఫైనాన్స్ రాంచంద్ర, ఐటి మేనేజర్ అశ్విని, ఎకౌంట్స్ ఆఫీసర్ హిమ వర్ష, శిరీష, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## మున్సిపల్ ఓటర్ జాబితా విడుదల

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ ఓటర్ ముసాయిదా జాబితాను గురువారం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజ్ రమేష్ మున్సిపల్ సిబ్బందితో ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాను అన్ని పార్టీల వారికి అందించడం జరుగుతుందని, కార్యాలయంలో జాబితాను చూసుకోవచ్చునీ, ఏమైనా ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 5 లోపు సూచించాలని పేర్కొన్నారు. ఈనెల 10 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 15 వార్డులకు గాను 16,824 ఓట్లు ఉండగా పురుషుల ఓట్లు 8231, మహిళా ఓట్లు 8592, ఆదర్ 1 ఓటు ఉన్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

## ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటనరీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయస్వామి గుడికి 35 కోట్ల 19 లక్షల రూపాయలు నిధులు కేటాయించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 3 వ తేదీ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకుడు దొంతుల సురేష్, మండల ఉపాధ్యక్షుడు ఇరుగురాల సంపత్, కొత్త కమలాకర్, గుండా శంకరయ్య, యువ నాయకుడు ఎరుకల నితిన్, వెంకటేష్, బాలయ్య, రాజయ్య, లక్ష్మి, మల్లమ్మ, రాజేశ్వరి తదితరులున్నారు.

## వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న వివాహ ప్రోత్సాహక బహుమతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల, సకలాంగులకు వివాహం చేసికొనినచో ప్రభుత్వం అందిస్తున్న రూ.1,00,000 వివాహ ప్రోత్సాహక బహుమతిని దివ్యాంగులు, దివ్యాంగులను వివాహం చేసుకొనిన కూడా మంజూరు చేయడానికి ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేశారు. కావున దివ్యాంగులు, సకలాంగులు వివాహం చేసుకొన్న తేదీతో 19.05.2025, తరువాత దివ్యాంగులను వివాహం చేసుకున్న దంపతులు వెబ్సైట్ ద్వారా ధరఖాస్తు చేసికొని సంబంధిత దరఖాస్తు ఫారంను జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## భగవంతుని సన్నిధిలో భజన పాటల పుస్తక ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో భగవంతుని సన్నిధిలో భజన పాటల పుస్తకాన్ని ఆవిష్కరించారు మేరకు భక్త మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో సి పెల్లి రాజమల్లు రచించి దండే రమాదేవి రవీందర్ దంపతులు ప్రచురణ కర్తలుగా నిలిచిన భగవంతుని సన్నిధిలో భజన పాటలు పుస్తకాన్ని మార్కండేయ దేవాలయ అధ్యక్షులు ఎలిగేటి దామోదర్ ఉమాదేవి దంపతులు ఆవిష్కరించారు దీని మొదటి ప్రతిని దండే మల్లేశంకు రెండవ ప్రతిని దండే సత్తెమ్మ రాజయ్య దంపతులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్ర ప్రేమలత శ్రీనివాస్ దంపతులు కాట్నపల్లి సర్పంచ్ గను శ్రీనివాస్ రెడ్డి తోపాటు పలువురు భక్తులు పుర ప్రముఖులు జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్నికలలో గెలిచిన ఓడినా ప్రజా పక్షం లో ఏప్పుడు ముందుంటాం

### మాజి మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తాల్ల ధర్మారం గ్రామం లో ఆరగుండాల ప్రాజెక్టు ను బీర్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజి మంత్రి జీవన్ రెడ్డి సందర్శించరు.తాళ్ల ధర్మారం గ్రామానికి వరప్రదాయిని అయినా అరగుండాల ప్రాజెక్ట్ తూము చెడిపోవడం తో మాజి మంత్రి జీవన్ రెడ్డి ద్రుష్టి కీ తీసుకుపోవడం తో వెంటనే స్పందించిన జీవన్ రెడ్డి తూము మరమ్మతులకు 78 వేలు మరియు అరగుండాల కాలువ షిల్టు పేరుకపోయినా మట్టి ని తీయడానికి 2 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారం తో కలెక్టర్ ద్వార ఇప్పించిన మాజి మంత్రివర్యులు జీవన్ రెడ్డి గారికీ తాళ్లధర్మారం గ్రామ యావత్ రైతంగం తరుపున ధన్యవాదములు తెలిపారు.జీవన్ రెడ్డి తో పాటు మండల నాయకులు సుభాష్ యాదవ్,సింగిల్ విండో అధ్యక్షులు నవీన్ రావ్ సర్పంచ్ లు శ్రీనివాస్ ,లక్ష్మ న్, శేఖర్ మాజి యం పి పి మసర్తి రమేష్, జితేందర్ యాదవ్ మాజి మండల ఉపాఅధ్యక్షులు లక్ష్మన్ రావ్ మల్లారెడ్డి మార్కెట్ కమిటి డైరక్టర్ జోగిరెడ్డి , మాజీ జడ్పిటిసి ముక్క శెంకర్,యువజన నాయకులు మల్లారెడ్డి, వీరేష్, అడేపు తిరుపతి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నూతన సంవత్సరం వేడుక

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు తెలిపారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ముందస్తు కార్యాచరణతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి వేడుకలను సమర్థవంతంగా నిర్వహించమని పేర్కొన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు ఎస్పీ గారు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 138 మంది మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించి పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు.పట్టుబడిన వారిని కౌన్సిలింగ్ చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా వేడుకలు జరుపుకోవడం వల్లే జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొందని అన్నారు.

## జగిత్యాల జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు

### -సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




నూతన సంవత్సరం 2026 సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, గడిచిన సంవత్సరం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో కీలకమైనదిగా నిలిచిందని తెలిపారు. పోలీస్ శాఖలో అనేక నూతన ఒడవడికలు, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడంతో పాటు, సిబ్బంది పూర్తి స్థాయి కార్యనిబద్ధతతో విధులు నిర్వర్తించేందుకు ఇది ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు.కొత్త సంవత్సరంలో కూడా జిల్లా పోలీస్ సిబ్బంది మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో తమ తమ విధులను నిర్వహిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించాలని సూచించారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా పని చేయాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకునేలా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.నూతన సంవత్సరపు సందర్భంగా జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో, అన్ని స్థాయిలలో ఉన్న అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది అని పేర్కొన్నారు.గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అంకితభావం, కృషి వల్లే జిల్లా వ్యాప్తంగా శాంతియుత వాతావరణం కొనసాగుతోందని తెలిపారు.అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా ఎస్పీ గారికి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ శేషాద్రిని రెడ్డి డీఎస్పీలు వెంకటరమణ, వెంకటరమణ, రఘు చందర్, రాములు, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 100శాతం బొగ్గు ఉత్పత్తి ..

### జిఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 202526సంవత్సరానికి 100శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 65,84,600 టన్నులకు గాను 65,70,957 టన్నులతో 100శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 11,31,600 టన్నులకు గాను 10,57,106 టన్నులతో 93శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డ్!! అని తొలగింపు లక్ష్యాలలో డిసెంబర్ మాసానికి గాను కేటాయించిన 52,50,000 క్యూబిక్ మీటర్ల కు గాను 62,76,962 క్యూబిక్ మీటర్లతో 120శాతం, 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,30,00,000 క్యూబిక్ మీటర్ల కు గాను 4,22,87,249 క్యూబిక్ మీటర్లతో 98 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే డిసెంబర్ 2025 నెలకు సంబందించిన సెటిల్ చేయబడిన టెర్మినల్ ప్రయోజనాలు సియంపిఎఫ్ 11, సియంపిఎస్ 12, వితంతు పెన్షన్ 4, గ్రాట్యూటీ 13, ఎఫ్ బి ఐ ఎస్ (ఎ) 34 లైఫ్ కవర్ పథకం 6, హెచ్ బి ఎల్ ఆర్ ఎస్,3 సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు 6,ఎస్ ఎల్ పి లు 187, వార్షిక ఇంక్రిమెంట్లు 37 ఇచ్చినట్టు తెలియజేశారు.




## లక్కీడ్రా విజేతలకు బహుమతుల పంపిణీ

చొప్పదండి : ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వహణకు వంద రూపాయల టోకెన్ లు రాసిన దాతలలో విజేతలను గురువారం ఎంపిక చేసి ఆలయ నిర్వాహకులు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి హోండా యాక్టివా స్కూటర్ ను సుల్తానాబాద్ కు చెందిన వలుస మురళి గెలుపొందగా, రెండవ బహుమతి చొప్పదండికి చెందిన కదారి విజయ ఎలక్ట్రిక్ స్కూటర్ గెలుచుకున్నారు. మూడవ బహుమతి ఎల్ఈడి టీవీని చొప్పదండికి చెందిన భీమనాతిని రాజు గెలుపొందారు. మరో 15 మందికి కన్సోలేషన్ బహుమతులను ప్రకటించారు. విజేతలకు ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చల్ల శివారెడ్డి, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి శ్రవణ్ కుమార్, వేంసాని రవీందర్ యాదవ్, గౌరవ సభ్యులు నలుమాచు రామకృష్ణ, బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మరిమడ్ల రాజు, కొండూరు శాంతన్ రెడ్డి, కోశాధికారి అయిట్ల మల్లేశం, విజయేందర్ రెడ్డి సభ్యులు పిట్టల మల్లేశం లు అందజేశారు. హోండా యాక్టివా స్కూటర్ నుబహుమతిగా పొందిన వలుస భాస్కర్ ఆలయ నిర్వహణకు రూ 6 వేల విరాళం ను ఆలయ చైర్మన్ కు అందజేశారు. అయ్యప్ప మాల ధారణ భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనలో విద్యార్థులు విజయం సాధించాలి

### వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

చొప్పదండి ప్రభాతవార్త,

విద్యార్థులు లక్ష్యసాధనలో విజయం సాధించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని వికాస తరంగాని రాష్ట్ర అధ్యక్షులు ట్రస్మ మాజీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆంగ్లమాన నూతన సంవత్సర వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థులు నూతన సంవత్సరంలో ప్రణాళికను ఏర్పాటు చేసుకుని విద్యారంగంలో రాణించేలా తయారు కావాలని సూచించారు ఉపాధ్యాయులు బోధించే అంశాలను నిశితంగా పరిశీలించి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు పాఠశాల విద్యార్థులు స్నేహపూరిత వాతావరణంలో ఉండి విద్యారంగంలో రాణించేందుకు ఒకరికి ఒకరు పరస్పర సహకారాలను అందించుకోవాలని సూచించారు గ్రామీణ ప్రాంతాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల రాణించడం హర్షనీయమని పేర్కొన్నారు పాఠశాల విద్యార్థులు పలు రంగాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకోవడం అభినందనీయమని పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతులను ప్రత్యేకంగా అభినందించారు అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యను బోధించడం హర్షనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కొండగట్టుకు రానున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### 35 కోట్లతో నిర్మించనున్న వసతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనకు ఏర్పాట్లు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ నెల 3వ తేదీన కొండగట్టుకు రానున్న నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు మహేష్ పెంటల ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొండగట్టులో భక్తుల సౌకర్యార్థం రూ.35.19 కోట్ల వ్యయంతో 96 గదుల వసతి గృహం మరియు 2,000 మంది దీక్ష విరమణ చేసుకునే మండపం నిర్మాణానికి టీటీడీ నుండి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ ఈ నెల 3వ తేదీన హాజరవుతున్నారని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ



శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ శివీది పొన్నం పవన్ , జనసేన నాయకులు అల్లె శ్రీకాంత్, నేరెళ్ల నరేష్ గౌడ్, ముద్రకోల హరికృష్ణ, ఎల్లారెడ్డి పేట మండల నాయకులు కిషన్, వేములవాడ నాయకులు నరేష్ గౌడ్, శ్రీకాంత్, వంగర సాయి కిరణ్, లఖన్, సాయి, శివప్రసాద్, మారుతి నాగరాజు, సతీష్, అరవింద్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి ప్రభాతవార్త:



పిఆర్ టియు టీఎస్ 2026 నూతన క్యాలెండర్ ను చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్, చందుర్తి మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డిలు గురువారం చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవిష్కరించారు, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ల కిషన్ మాటాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 6 డి ఏ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని. జులై 2023 నుంచి అమలు కావలసిన పిఆర్సీని 45శాతం ఫిట్మెంట్ ప్రభుత్వం వచ్చే మార్చి లోపు అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ వచ్చే విధంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కృషి చేస్తున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో చందుర్తి మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, అసోసియేట్ అధ్యక్షులు కైరి లింగయ్య ఉపాధ్యాయులు జువ్వాడి అనిల్ కుమార్, నరేష్, రమేష్, ఏరువ రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి రామగిరి స్వరాజ్య లక్ష్మి. నాయిని రజిత, అన్నాడి రజిత, పిట్టల భాగ్యలక్ష్మి, సంయుక్తరాణి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెరాజు, ఉపాధ్యక్షుడిగా లాలశంకర్, కోశాధికారిగా చొక్కాల రాజయ్య, ముఖ్య కార్యదర్శిగా పిట్టల బాబు, కార్యదర్శిగా ఆరె లక్ష్మణ్, సలహాదారునిగా చొక్కాల అనిల్ ను ఎన్నుకున్నారు. అలాగే గ్రామంలోని పెద్దమ్మ ఆలయ చైర్మన్ గా ఆరె అనిల్, ఉపాధ్యక్షుడిగా కర్నాల గంగాధర్, సలహాదారులుగా లాల భద్రయ్య, గంగు సురేష్, గుమ్మడి భాస్కర్, చొక్కాల విజయ్ లను ఎన్నుకున్నారు. సంఘంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం సభ్యులు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి, ఎందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



మండలంలోని మామిడిపల్లి గ్రామంతో పాటు పలు గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను పలు సంఘాల సభ్యులు సన్మానించారు. మామిడిపల్లి సర్పంచ్ వన్నాల లకార్రెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు కులేరు రవీందర్, మధునాల స్వరూపలతో పాటు పలువురిని అంబేద్కర్ సంఘం సభ్యులు శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఆరె సంఘం అధ్యక్షుడిగా మల్లేశం

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆరె కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాతు బండ చిన్న మల్లేశం, ఉపాధ్యక్షుడిగా కొడుక శ్రీనివాస్, కోశాధికారిగా మోకిడె శ్రీనివాస్, కార్యదర్శిగా వాంకె నాగయ్య, ప్రధాన కార్యదర్శి కోల బాపురావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి కులస్థులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

### ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్‌లో ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆటో యూనియన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, నాయకులు సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, ఇప్పాపుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారితసంఘం ఆధ్వర్యంలో ఆక్యుప్రెషర్ ఉచిత హెల్త్ క్యాంపు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడలోని మున్నూరు కాపు సత్ర సంఘభవనంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్యూప్రెషర్ ,సుజోక్, అయస్కాంత,వైబ్రేషన్ థెరపీ ఉచిత చికిత్స ఆరోగ్య క్యాంపును సంఘం నాయకులు కొండా దేవయ్య, పోలాస నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జరుగు ఉచిత ఆరోగ్య క్యాంపు లో అక్యుప్రేషర్లో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య చికిత్స చేస్తారని తెలిపారు. ఈ వైద్య చికిత్స శిబిరంలో ప్రజలు పాల్గొని తమ వ్యాధులకు చికిత్స పొందాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వైద్యులు పాల్గొన్నారు

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనసంవత్సరంలో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ.. 2026 సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి రాబోవు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలనికోరారు. గతంలో చేసిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ప్రతి విద్యార్థి మంచి నడవడితో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు ఎర్రం గంగనర్సయ్య, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పెన్షనర్ల డైరీలను ఆవిష్కరించిన కలెక్టర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. గురువారంకలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ సత్యప్రసాద్‌కు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పెన్షనర్స్, సీనియర్ సిటిజేన్లు కలిసి పుష్పగుచ్చాలు, మెమోంటో లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఎమ్.డి. యాకూబ్, అశోక్ రావు, ప్రకాష్ రావు, సత్యన్నారాయణ, దుబ్బేశం, కట్ట గంగాధర్, సంజీవ రావు,, జాఫర్, యాకూబ్ హుస్సేన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ అభివృద్ధిని మరింత వేగంగా చేస్తాం

### - న్యూ ఇయర్ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ నియోజక వర్గ అభివృద్ధిని మరింత వేగంగా చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని 26వ వార్డులో కాంగ్రెస్ నాయకులు సిగ్రం ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో, తిప్పాపూర్‌లో ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన ఆటో యూనియన్ సభ్యులను ఆయన ఘనంగా సత్కరించారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్జీ-1 ఏరియాలో నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -ఉద్యోగులకు ప్రమోషన్ ఉత్తర్వుల పంపిణీ
## -ఉత్పత్తి, భద్రతపై జీఎం సూచనలు

గోదావరిఖని ,ప్రభాతవార్త:





నూతన సంవత్సరం-2026ను పురస్కరించుకుని ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ఏరియాలోని అన్ని గనులు, విభాగాలను ఆయన సందర్శించి ఉద్యోగులకు సేవా లింక్ ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు.గోదావరిఖని ఓపెన్ కాస్ట్ గని, గోదావరిఖని-2, 2ఏ, గోదావరిఖని-1, 3 గనులు, సెంట్రల్ స్క్రీనింగ్



ప్లాంట్, ఏరియా వర్క్‌షాప్, ఏరియా ఆసుపత్రి తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియా అధికారులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ఉత్పత్తి చేయాలని సూచించారు.అన్ని గనులకు కేంద్రబిందువైన జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సమయానికి, ఉత్సాహంగా పనులు పూర్తి చేసి కార్మికులకు సహకరించాలని తెలిపారు. అలాగే ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, ఎస్ ఓటు జీఎం కె. చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కె. రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే అన్ని గనుల్లోని అధికారులు, కార్యదర్శి విభాగ ఉద్యోగులు, ఇతర అధికారులు హాజరయ్యారు.జనరల్ మేనేజర్ కార్యాలయంలో సహాయ జనరల్ మేనేజర్ పి. నాగేశ్వరావు, సహాయ జనరల్ మేనేజర్ పరిశ్రమాభివృద్ధి విభాగం ఎ. ఆంజనేయులు, కార్యాలయ ప్రధాన కార్యదర్శి ఇ. రాజు, సింఎంఏఏ ఖజానాదారు ఎ. క్రాంతికుమార్ తో పాటు అన్ని శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో నూతన సంవత్సరం వేడుకలు

## కేక్ కట్ చేసి ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపిన కార్యనిర్వాహక డైరెక్టర్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఎన్‌టీపీసీ రామగుండం ప్రాజెక్టు ప్రాంగణంలో నూతన సంవత్సరం-2026ను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యనిర్వాహక డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎన్‌టీపీసీ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులు సమష్టిగా చూపుతున్న కృషి, నిబద్ధతను ఆయన అభినందించారు. కొత్త సంవత్సరం సంస్థకు మరింత ఉత్సాహం, అభివృద్ధి, విజయాలను తీసుకువస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.సామూహికత, సానుకూలతను ప్రతిబింబించిన ఈ వేడుకలు రానున్న సంవత్సరానికి ఉత్సాహభరితమైన ఆరంభాన్ని సూచించాయి.





# నూతన సంవత్సర వేడుకలు



**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ కట్ చేసి, అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి కృష్ణ, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటుజీఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి, శ్యామల, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 100శాతం బొగ్గు ఉత్పత్తి

జీఎం బి.వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో 202526సంవత్సరానికి 100శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జీఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలలో 65,84,600 టన్నులకు గాను 65,70,957 టన్నులతో 100శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ మాసానికి గాను లక్ష్యాలలో 11,31,600 టన్నులకు గాను 10,57,106 టన్నులతో 93శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డ్!! అని తొలగింపు లక్ష్యాలలో డిసెంబర్ మాసానికి గాను కేటాయించిన 52,50,000 క్యూబిక్ మీటర్ల కు గాను 62,76,962 క్యూబిక్ మీటర్లతో 120శాతం, 202526 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,30,00,000 క్యూబిక్ మీటర్ల కు గాను 4,22,87,249 క్యూబిక్ మీటర్లతో 98 శాతం ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే డిసెంబర్ 2025 నెలకు సంబంధించిన సెటిల్ చేయబడిన టెర్మినల్ ప్రయోజనాలు సియంపిఎఫ్ 11, సియంపిఎస్ 12, వితంతు పెన్షన్ 4, గ్రాట్యూటీ 13, ఎఫ్ బి ఐ ఎస్ (ఎ) 34 లైఫ్ కవర్ పథకం 6, హెచ్ బి ఎల్ ఆర్ ఎస్,3 సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు 6,ఎస్ ఎల్ పి లు 187, వార్షిక ఇంక్రిమెంట్లు 37 ఇచ్చినట్టు తెలియజేశారు.

మంథని వార్త

# మచ్చుపేట ఉప సర్పంచ్‌కు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం కేంద్రంలో మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్‌గా దొంతుల రాకేష్‌ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గద్దం శ్రీధర్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గద్దం శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్, సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస్, ఐతు చంద్రశేఖర్, ఎల్లంకి సత్యనారాయణ, మల్యాల వెంకట రాజం, కజ్జం రమణయ్య, చెక్కిలం రమణయ్య, అనంతుల నాగభూషణం, కట్కూరి రవీందర్, ఎల్లంకి సత్యనారాయణ, ఎల్లంకి సుమన్, ఎల్లంకి రాజు, కట్కూరి వీరేశం పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కరువు

## -చిన్నచిన్న మాత్రలకే అవస్థలు..
## -డ్రాప్స్ కూడా లేవంటూ రోగుల ఆగ్రహం.

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. సాధారణంగా అందుబాటులో ఉండాల్సిన చిన్నచిన్న మాత్రలు, సిరప్‌లు, డ్రాప్స్ కూడా లేవని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులు ప్రిస్క్రిప్షన్‌తో ఫార్మసీ కౌంటర్ వద్దకు వెళ్లగానే మందులు లేవంటూ చెప్పడంతో నిరాశకు గురవుతున్నారు.జ్వరం, దగ్గు, నొప్పులు వంటి సాధారణ వ్యాధులకు అవసరమైన మందులు కూడా అందకపోవడంతో బయట ప్రైవేటు మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగులు వాపోతున్నారు. ఆర్థిక స్థోమత లేని పేదలకు ఇది మరింత భారంగా మారిందని పేర్కొంటున్నారు.కంటి డ్రాప్స్, పిల్లలకు అవసరమైన సిరప్‌లు, మల్టీ విటమిన్ మాత్రలు సైతం అందుబాటులో లేవని సమాచారం. ఆసుపత్రికి రోజూ వందలాది మంది వస్తుండగా, మందుల కొరత వల్ల వైద్య సేవలు అర్ధాంతరంగా నిలిచిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మందుల సరఫరాలో జాప్యం జరుగుతుందా..? లేక నిర్వహణ లోపమేనా..? అన్న ప్రశ్నలు రోగుల నుంచి వస్తున్నాయి. వెంటనే మందుల నిల్వలను పునరుద్ధరించి, పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలంటూ బాధితులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్జీ 3 జిఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఓటూజిఎం

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3, ఎఎల్‌పి జీఎం కొలిపాక నాగేశ్వరరావుకు ఎస్ఓటూజిఎం రామోహన్ గురువారం పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వీటిసి మేనేజర్ సుజిత్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్పక్టర్ నాగెల్లి సాంబయ్య, మార్త వీరన్న ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -బిజెపి రాష్ట్ర నాయకులు రాం సుధాకర్ రావు

ధర్మపురి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర నాయకులు రాం సుధాకర్ రావు అన్నారు. ధర్మపురి పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాం సుధాకర్ రావు మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి,పిల్లి శ్రీనివాస్, బెజ్జారపు లవన్, బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏజిపిలు

ధర్మపురి, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్లీడర్లు గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లాకు చెందిన ఇతర అధికారులను సైతం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏజిపి బోగ ఓం ప్రకాష్, ధర్మపురి ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్, కోరుట్ల ఏజిపి గోనె రాజేష్ కన్నా, మెట్ పల్లి ఏ జి పి మొహమ్మద్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేటలో నూతన సంవత్సర సంబరాలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్థానిక సర్పంచి మోకనపల్లి దేవరాజు కేకు కోసి గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సర్పంచ్ దేవరాజు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పంటలు పండాలని కోరారు, గ్రామ అభివృద్ధి తన వంతు సహకారం ఉంటుందని, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు బాణాల లక్ష్మారెడ్డి, ఎండి కరీం, డాక్టర్ ఇస్మాయిల్, పోతుగంటి రఘుపతి, మ్యాదరి లక్ష్మీరాజం, కొమురయ్య, కోమటిరెడ్డి ఆనంద రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మారుమోగిన చిల్వకోడూర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అయ్యప్ప నామస్మరణతో చిల్వాకోడూర్ గ్రామ మారు మోగింది.ప్రతిఏటా ఆంగ్ల నూతన సంవత్సరం రోజున నిర్వహించే సామూహిక అయ్యప్ప పడిపూజ గురుస్వాములు రంజిత్ శర్మ ,సత్యనారాయణ,వేణు గురుస్వాముల ఆధ్వర్యం లో వైభవంగా నిర్వహించారు.ముందుగా గణపతి సుబ్రహ్మణ్యం గౌరీ అయ్యప్ప స్వామి పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం ,కుంకుమ పూజ పదు నెట్టాంబడి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాములు ,భక్తులకు తీర్థప్రసాదంతో పాటు అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ అయ్యప్ప స్వాములు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితా విడుదల

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 1 నుండి 15 వార్డులకు సంబంధించి వార్డుల వారీగా ముసాయిదా జాబితాను షెడ్యూల్ ప్రకారం ప్రచురించినట్లు ఆయన తెలిపారు.ప్రకటించిన ఓటరు జాబితాను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డులపై అతికించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలె గంగాధర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేశ్, మెప్మా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధికి కృషి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని లోత్తునూర్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు అన్నారు. మండలంలోని లోత్తునూరు గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం సంఘ భవనంలో సమావేశం అనంతరం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కొప్పు అంజయ్య, ఉపాధ్యక్షులు సామల పెద్ద గంగారాం, కోశాధికారి కొప్పు గంగాధర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులను ద్దేశించి అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు సంఘ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొప్పు మొండయ్య, సామల తిరుపతి,కొప్పు తిరుపతి, పంతవేణి సత్తయ్య, కొప్పు రాకేష్ ,కొప్పు సత్తయ్య ,కొప్పు శ్రీనివాస్ ,కొప్పు రమేష్, కొండబత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నూతన కార్యవర్గం ఎన్నిక

### -గామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్
### -మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో గురువారం రోజున అంబేద్కర్ సంఘ భవనం వద్ద నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూడ లక్ష్మణ్ మండల శాఖ అధ్యక్షుడిగా నక్క జితేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా నక్క శంకర్ ఉపాధ్యక్షులుగా నక్క పెద్దిరాజు నక్క కిషోర్, కోశాధికారిగా దూడ అంజయ్య సంయుక్త కార్యదర్శిగా దూడ తిరుపతి, ఎర్రం శ్రీనివాస్ ప్రచార కార్యదర్శిగా దూడ లోకేష్ ఉప్పారపు అనోక్ లు ఎన్నికయ్యారు. తదనంతరం ఈ కార్యవర్గానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ సన్మానించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ,మండల శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కులం సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు పెద్దలు మాజీ అధ్యక్షుడు నక్క చంద్రమౌళి మాజీ ఉపాధ్యక్షుడు దూడ జీవన్ పలువురు సీనియర్ నాయకులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వివాదాస్పదమైన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణ శివారులో గల కమలాపూర్ రోడ్డులోని మోరీల వాగు ప్రాంతంలో గురువారం విద్యుత్ అధికారులు చేపట్టిన నూతన స్తంభాల ఏర్పాటు పనులు వివాదాస్పదంగా మారడంతో స్థానిక ముస్లింలు ఆందోళన వ్యక్తం చేశారు. గోరీల వాగు ఒడ్డున గల ప్రైవేట్ స్థలంలో హుస్సేన్ మియా దర్గాతో పాటు మరణించిన ముస్లింల గోరీలు ఉండగా,విద్యుత్తు అధికారులు నూతన స్తంభాల ఏర్పాటుకోసం సదరు స్మశానవాటిక స్థలంలో గురువారం జేసీబీ తో తవ్వకాలు జరిపారు. జెసిబి తో వృక్షాలను తొలగించగా దర్గాతోపాటు కొన్ని సమాధులు కూలిపోయాయి.దాంతో ముస్లింలు సంఘటన స్థలానికి చేరుకొని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై మహేష్ అక్కడికి చేరుకొని ముస్లింలతో మాట్లాడి వారిని సముదాయించారు. ఇట్టి విషయంలో సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు దినేష్ సంఘటన స్థలాన్ని చేరుకొని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో వివరించారు.దాంతో మంత్రి స్పందించి స్మశానవాటిక స్థలానికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ అధికారులు స్పందించి దర్గాతోపాటు సమాధులను యధావిధిగా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ముస్లింలు ఆందోళన విరమించారు.

## రామనామ మార్మోగింపు..

### మల్యాపేటలో కిక్కిరిసిన భక్తులు

**ప్రభాతవార్త, కోనరావుపేట:**నూతన సంవత్సర శుభారంభాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండలం మల్యాపేట గ్రామంలోని శ్రీకోదండరామాలయం భక్తులతో కిక్కిరిసింది. గురువారం తెల్లవారుజాము నుంచే జిల్లా నలుమూలలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కోదండరాముని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిశ్రద్ధలతో నిండిపోయి, జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. పుష్పాలంకరణలతో ప్రత్యేకంగా అలంకరించిన కోదండరాముడు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాడు. నూతన సంవత్సరంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో దర్శన కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. భక్తుల రాకతో మల్యాపేట గ్రామం భక్తిసందడితో కళకళలాడింది.

# నిఘా నీడలో నూతన వేడుకలు ప్రశాంతం

**-281 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**

**-నంబర్ ప్లేట్ సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలు సీజ్**

**-కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నిఘా నీడలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టడంతో పోలీసులు హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 281మందిపై కేసులు నమోదు చేశారు. ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో పట్టుబడిన 281 వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా కమీషనరేట్ వ్యాప్తంగా నంబర్ ప్లేట్ లేని , సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలను సీజ్ చేసారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రంతా విధుల్లో ఉండి నిఘా కొనసాగించారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగాహన కల్పించినప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు , అంకితభావంతో పనిచేసిన పోలీస్ సిబ్బందికి సిపి అభినందనలు తెలియజేశారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమం ప్రారంభం

**-గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 (రోడ్ సేఫ్టీ మంత్ 2026) ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు జాతీయ భద్రత మాసోత్సవం 2026 గోడ పత్రిక ఆవిష్కరిస్తూ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రయాణికుల భద్రతతో పాటు తమ స్వంత భద్రత కోసం డ్రైవర్లు మరియు కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో అవగాహన మరియు క్రమశిక్షణ ఎంతో కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద



నపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, , జిల్లా రవాణా శాఖ అధికారులు, డిపో మేనేజర్, ఏ.ఎం.టి, డిపో సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామగుండంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన

**•అభ్యంతరాల స్వీకరణకు గడువు**

**•5న రాజకీయ పార్టీలతో సమావేశం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ పోలింగ్ స్టేషన్ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను బుధవారం అధికారికంగా విడుదల చేసింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ఈ జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. ముసాయిదా ఓటరు జాబితాలో ప్రచురించిన పేర్లు, చిరునామాల్లో ఏవైనా తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత వారు లిఖితపూర్వకంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా తుది ఓటరు జాబితాను తప్పులులేని విధంగా సిద్ధం చేయనున్నారు.

**•మొత్తం ఓటర్లు 1.82 లక్షలు**

ప్రస్తుతం విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మొత్తం 1,82,976 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలోపురుషులు: 91,395మహిళలు: 91,551ఇతరులు: 30 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పురుషులు, మహిళా ఓటర్ల సంఖ్య దాదాపు సమానంగా ఉండటం విశేషం.

**•5న రాజకీయ పార్టీలతో సమావేశం**

ముసాయిదా ఓటరు జాబితాపై సమగ్ర చర్చ కోసం నగర పాలక సంస్థ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సమావేశం తేదీ 05 న ఉదయం 10 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరగనుంది. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

**•ఉన్నతాధికారుల సమక్షంలో ప్రదర్శన**

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) తో పాటురామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ, అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రటరీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఓ ఆంజనేయులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియకు కీలక దముసాయిదా ఓటరు జాబితా విడుదలతో రామగుండంలో ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరింది. అభ్యంతరాల పరిష్కారం, రాజకీయ పార్టీలతో చర్చల అనంతరం తుది ఓటరు జాబితా ప్రకటించనుండగా, ఆ తరువాత డివిజన్ల వారీగా రిజర్వేషన్లు, ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**▫ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**▫ భీమేశ్వర ఆయలంలో ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ పూజలు**

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాటు చేయా లని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఎఎస్పీకి రుత్విక్ సాయి, ఆర్‌డీఓ రాధాభాయ్‌ని అర్చకులు, స్వామివారి ప్రసాదం అందజేసి, ఆశీర్వచనం అందజేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగునీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, విఐపి, వివిఐపి, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుఎగుతూ ఇన్‌ఛార్జి కలెక్ట్, ఎస్పీ పరిశీలించారు. భీమేశ్వర, బద్ధి పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డిఈ రఘునందన్, తహాశీల్దార్ విజయ ప్రకాష్ రావు తదితరులున్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మంత్రి అడ్లూరి, ఆది శ్రీనివాస్

మల్యాల , ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి నూతన సంవత్సరం సందర్భంగా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, అంతేకాకుండా, రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ లు కూడా కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో మల్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్య అరైవ్ అలైవ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన అరైవ్‌అలైవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్‌అలైవ్' పోస్టర్‌ను సిపి తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను ద ష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిరక్ష్యప్పు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కలెక్టరేట్ లో అట్టహాసంగా సాగిన నూతన సంవత్సర వేడుకలు

**భారీగా తరలివచ్చిన వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు**

**పోటా పోటీగా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఉద్యోగుల భాగస్వామ్యంతోనే జిల్లాగా ప్రగతి సాధ్యం**

**జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా పనిచేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య డాక్టర్ శారద**



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 01:**

జిల్లా ప్రజలు సుభిక్షంగా జీవించడానికి ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయుటకు భాగస్వామ్యులు అయినప్పుడే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ డిఆర్డిఏ) ఉద్యోగుల తో పాటు వివిధ శాఖల ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ సత్యసారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డిఓ సుమ, సీఈవో, డిఆర్డిఓ రామ్ రెడ్డి లకు పుష్పగుచ్చాల అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపించేశారు. అనంతరం సెర్ప్, గ్రామీణ అభివృద్ధి సంస్థ, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తోపాటు వివిధ శాఖల 2026 నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను, ఆవిష్కరించారు.కలెక్టర్ సత్యసారద మాట్లాడుతూ... జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా జీవించాలని, ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు భారీగా తరలివచ్చి పోటాపోటీగా నూతన క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించడంతో కలెక్టరేట్ ప్రాంగణమంతా సంతోషాల సందడితో జాతర వాతావరణాన్ని తలపించింది. సెర్ప్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, రెవెన్యూ, పోలీస్, విద్య వైద్య ఆరోగ్య వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యోగులు టీఎన్జీవో, పంచాయతీరాజ్ రూరల్ దెవలప్మెంట్ గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఉద్యోగ సంఘాల నాయకులు, ఆదరసంది, రాజీరు, కాందారి సారయ్య జిల్లా ప్రధాన కార్యదర్శిలు గోలి కొమురయ్య గూగులోత్ వెంకన్న డిఆర్డిఏ ఏపీ డి రేణుకా దేవి, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు మర్రి దాసు అనిల్ కుమార్, రేవతి, వరలక్ష్మి ్రు, ఏ, సుధాకర్ శ్రీనివాస్, లవ కుమార్, వనమ్మ రంగు కిరణ్, సుధాకర్ రమేష్ రాజీర్, ఏలియా, శ్యాసన్ మోహన్ బాబు రాజయ్య, రాజు, రమేష్, సుజాత లక్ష్మి ్రు, తదితరులు

# ఓసీపీ-5లో నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కార్మికులతో మల్లన్న భేటీ..హక్కులపై ఆవేదన వ్యక్తం**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**





గోదావరిఖని ఓపెన్కాస్ట్ ప్రాజెక్టు-5లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టిబీజీకేఎస్ మాజీ అధ్యక్షుడు కేంగర్ల మల్లన్న కార్మికులు, అధికారులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులతో నేరుగా మాట్లాడిన ఆయన, గతంలో సాధించిన హక్కులు తప్ప గత ఏడు-ఎనిమిది సంవత్సరాలుగా కార్మికులకు ఒక్క కొత్త హక్కు కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక రంగంలో అనుభవం కలిగిన నాయకుడు ఎల్లప్పుడూ ముందుండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి నాయకులు స్తబ్దుగా ఉంటే వ్యక్తిగతంగా నష్టం జరగొచ్చని, అయితే అది సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీరని నష్టాన్ని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితిపై త్వరగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, మీ బాటలో నడవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని కార్మికులు మనస్ఫూర్తిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లన్న వెంట నాగుల మోహన్ రావు, చిగురుపల్లి మహేష్, దొడ్ల సతీష్, చిక్కుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ బ్యాడ్మింటన్ పురుషుల జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ సౌత్జోన్ ఇంటర్ యూనివర్సిటీ కేయూ బ్యాట్మెంటన్ పురుషుల జట్టును ఎంపిక చేసినట్టు యూనివర్సిటీ క్రీడాకార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫెస్టివల్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :**

ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫెస్టివల్ ఈనెల 6వ తేది (మంగళవారం) ఉదయం 8గంటల నుంచి విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు, దీనికి సంబందించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంతో కలిసి విడుదల చేసినట్టు, ఆసక్తి ఉన్న వాలంటీర్లు లిటరరీ, క్రియేటివ్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎగ్జిబిషన్లో నమోదు చేసుకోవాలని విజేతలకు బహుమతుల ప్రధానం అదే రోజు ఉంటుందని, ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్తారి, డాక్టర్ కే.ఐలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్స్ సుంకరి శ్రీదేవి, ఎ.రమేష్, ఎ.శ్రీలత తదితరాలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్య అరైవ్ అలైవ్

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన అరైవ్అ్కలెవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్అ్కలెవ్' పోస్టర్ను సిపి తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను ద ష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిరక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అరైవ్అ్కలెవ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం,రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు, జంతువులు,ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు.తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురకితంగా మరియు విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పం వర్ధక శాఖ అధికారి ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపిన వెటర్నరీ సంఘ నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజిల్లా మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్ ని, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ గార్లను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ శుభాకాంక్షలు తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ అశోక్,ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రాకేష్, వివిధ మండలాల డాక్టర్లు డాక్టర్ సంతోష్, డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ రవీందర్, డాక్టర్ వేణుగోపాల్ డాక్టర్ తిరుపతి పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ముగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వ విద్యాలయం ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ టోర్నమెంట్ మెన్ వరంగల్ జోన్ 2025-26 ముగింపు కార్యక్రమం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, విశిష్టఅతిథిగా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య పాల్గొన్నారు. ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం మానసికవికాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత జట్టు స్ఫూర్తిని పెంచుతాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, గెలుపు ఓటములు నేర్పుతా యన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ఫిజికల్ ఎడ్యు కేషన్ టీచర్స్ అసోసియేషన్ బాధ్యులతోపాటు ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ కుమారస్వామి, అఫ్జల్, అస్లాం, సుమన్ వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.